


షణ్ముఖ
SHANMUKHAVELUGU
RNI : APTEL / 2023 / 89152

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక




సంపుటి : 2 సంచిక : 228 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ మంగళవారం 15 జూలై 2025 పేజీలు 8 : వెల 3/-ఒంగోలు

VOLUME : 02 ISSUE : 228 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Tuesday 15 July 2025 PAGES : 8 PRICE : 3/-

# ఫైబర్ నెట్‌లో వైసీపీ కార్యకర్తల్ని నియమించి దోచుకున్నారు

- ఏపీ ఫైబర్ నెట్ పై సీఎం చంద్రబాబు సమీక్ష
- సంస్థను మళ్లీ గాడినపెడదాం అంటూ అధికారులకు దిశానిర్దేశం
- కొత్త విధానాలు అమలు చేసి కనెక్షన్లు పెంచుకోవాలని సూచన
- భారత్ నెట్ కార్యక్రమంతో ఫైబర్ నెట్ అనుసంధానానికి ఆమోదం

**(షణ్ముఖ వెలుగు, అమరావతి,జూలై 14)**

గతంలో 2014-19 మధ్య ప్రతిష్ఠాత్మకంగా తీసుకువచ్చిన ఏపీ ఫైబర్ నెట్ ప్రాజెక్టును వైసీపీ ప్రభుత్వం సర్వనాశనం చేసిందని... దీన్ని తిరిగి గాడిలో పెట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులతో అన్నారు. సంస్థ ముందున్న సవాళ్లు, ఆర్థిక సమస్యలు, ఫైబర్ నెట్‌ను పూర్తి స్థాయిలో గాడిన పెట్టేందుకు తీసుకోవాల్సిన చర్యలు, కొత్త పాలసీ నిర్ణయాలపై సోమవారం నాడు సచివాలయంలో అధికారులతో సీఎం సమీక్ష నిర్వహించారు. ప్రజలకు, విద్యార్థులకు, ప్రభుత్వ విభాగాలకు ఉపయోగపడాల్సిన వ్యవస్థను గత ప్రభుత్వం రాజకీయ అవసరాల కోసం వాడుకుందని... దీంతో ఫైబర్ నెట్ ప్రాజెక్టు లక్ష్యం దెబ్బతిందని సీఎం అన్నారు. 2019లో 8.70 లక్షల కనెన్షన్‌లు ఉండగా... వైసీపీ ప్రభుత్వంలో వాటి సంఖ్య 4.50 లక్షలకు పడిపోవడమే ఇందుకు నిదర్శనం అని గుర్తు చేశారు.

దొడ్డిదారిన వైసీపీ కార్యకర్తలకు కొలువులు "నాడు కేవలం 130 మంది ఉద్యోగులతో సంస్థను అద్భుతంగా నడిపాం... 8 లక్షలకు పైగా కనెక్షన్లు ఇచ్చాం...కానీ వైసీపీ ప్రభుత్వం తన పార్టీ కార్యకర్తలకు ఉద్యోగుల కోసం సంస్థలో లేని పోస్టులు సృష్టించింది. 130 మంది ఉద్యోగులను 1,350కి పెంచి దోచుకుంది. ప్రభుత్వ వ్యవస్థల్లో వందల, వేల మందిని నియమించి... పార్టీ కోసం పని చేయించుకునే కొత్త తరహా అవినీతికి గత ప్రభుత్వం పాల్పడింది. ఫైబర్ నెట్‌లో సొంత వాళ్లను నియమించి పార్టీ కోసం పని చేయించుకున్నారు. దీనికి కారణమైన వారిని గుర్తించాలి. నాటి నియామకాలపై విచారణ జరిపి... అన్ని వివరాలు వెలుగులోకి తీసుకురావాలి. -మిగతా 2లో



# ర్యాంకర్లను సన్మానించిన ఏపీ విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్

జాతీయ స్థాయిలో తెలుగు విద్యార్థుల సత్తా
ఉండవల్లి నివాసంలో విద్యార్థులను కలిసిన మంత్రి నారా లోకేశ్
రాష్ట్రానికి గర్వకారణంలా నిలిచారని అభినందనలు



**(షణ్ముఖ వెలుగు, అమరావతి,జూలై 14)**

నీట్ యూజీ, జేఈఈ అడ్వాన్స్‌డ్ పరీక్షల్లో జాతీయ స్థాయిలో అద్భుత ర్యాంకులు సాధించిన ఆంధ్రప్రదేశ్ విద్యార్థులను రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ అభినందించారు. రాజమండ్రికి చెందిన డి.కార్తీక్ రామ్ నీట్ యూజీ పరీక్షలో ఓపెన్ కేటగిరీలో జాతీయ స్థాయిలో 19వ ర్యాంక్, ఏపీ స్టేట్ ఫస్ట్ ర్యాంక్ సాధించగా, జేఈఈ అడ్వాన్స్‌డ్‌లో పాలకొల్లుకు చెందిన కోటిపల్లి యశ్వంత్ సాత్విక్ 113వ ర్యాంక్, రాజమండ్రికి చెందిన కంచుమర్తి ప్రణీత్ 311వ ర్యాంక్ సాధించారు.ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు ఆధ్వర్యంలో ఉండవల్లిలోని తన నివాసంలో ఈ విద్యార్థులను కలిసిన మంత్రి నారా లోకేశ్, వారి ప్రతిభకు ముగ్ధులైనట్లు తెలిపారు. "తమ కృషి, పట్టుదలతో జాతీయ స్థాయిలో ఉత్తమ ర్యాంకులు సాధించిన ఈ విద్యార్థులు రాష్ట్రానికి గర్వకారణంగా నిలిచారు" అని సోషల్ మీడియా వేదికగా ప్రశంసించారు. ఈ సందర్భంగా విద్యార్థుల సాధనను కొనియాడిన మంత్రి, రాష్ట్రంలోని ఇతర విద్యార్థులకు వారు స్ఫూర్తిగా నిలవాలని ఆకాంక్షించారు.

# అశోక్ గజపతిరాజుకు గవర్నర్ పదవి.. పవన్ కల్యాణ్ ఏమన్నారంటే...!

గోవా గవర్నర్ గా అశోక్ గజపతిరాజు నియామకం
రాష్ట్రపతి ఆమోదముద్ర
అశోక్ గజపతిరాజుకు శుభాకాంక్షలు తెలిపిన పవన్

**(షణ్ముఖ వెలుగు, అమరావతి,జూలై 14)**

తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు, కేంద్ర మాజీ మంత్రి పూసపాటి అశోక్ గజపతిరాజు గోవా రాష్ట్ర గవర్నర్‌గా నియమితులయ్యారు. -మిగతా 2లో



# జల వివాదం.. తెలుగు రాష్ట్రాల సీఎంల భేటీకి కేంద్రం ఏర్పాట్లు

**(షణ్ముఖ వెలుగు, అమరావతి,జూలై 14)**

జల వివాదంపై చర్చకు తెలుగు రాష్ట్రాల సీఎంల భేటీకి కేంద్రం ఏర్పాట్లు చేసింది. ఈ నెల 16న ఢిల్లీలో కేంద్ర జల్‌శక్తి మంత్రి సీఆర్ పాటిల్ నేతృత్వంలో ఏపీ సీఎం చంద్రబాబు, తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి సమావేశం కావాలని కేంద్రం కోరింది. ఈ మేరకు వీరిద్దరిని ఆహ్వానిస్తూ కేంద్ర జల్‌శక్తి శాఖ సర్క్యులర్ విడుదల చేసింది. ఈ భేటీకి హాజరయ్యేందుకు ఇద్దరు సీఎంలకు వీలవుతుందో లేదో తెలపాలని పేర్కొంది. మరోవైపు కృష్ణా, గోదావరి వాటాల సాధనకు కేంద్రంపై ఒత్తిడి తేవాలని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి నిర్ణయించారు. కృష్ణాపై రాష్ట్రంలోని ప్రాజెక్టులకు క్లియరెన్స్ ఇవ్వాలని, నీటి కేటాయింపులు, ప్రాజెక్టులకు ఆర్థిక సాయం చేయాలని కేంద్రాన్ని సీఎం కోరనున్నారు. రేపు ఢిల్లీ వెళ్ల నున్న ఏపీ సీఎం చంద్రబాబు ఏపీ సీఎం చంద్రబాబు మంగళ వారం ఢిల్లీ వెళ్లనున్నారు. మధ్యాహ్నం 12 గంటలకు ఆయన అక్కడికి చేరుకోనున్నారు. కేంద్రమంత్రులు అమిత్‌షా, అశ్వినీ వైష్ణవ్, సీఆర్ పాటిల్‌తో సమావేశం కానున్నారు. ఈనెల 17న రాత్రి 9 గంటలకు తిరిగి విజయవాడకు చంద్రబాబు చేరుకోనున్నారు.

# అమరావతిలో బిట్స్ 'ఏఐ ప్లస్ క్యాంపస్'

రూ.1,000 కోట్ల పెట్టుబడి.. 7వేల మంది విద్యార్థులకు అవకాశం
2027లో ప్రవేశాలు ప్రారంభం
బిట్స్ పిలానీ కులపతి కుమారమంగళం బిర్లా వెల్లడి



**(షణ్ముఖ వెలుగు, అమరావతి,జూలై 14)**

ఈనాడు, అమరావతి: రాజధాని అమరావతిలో 'ఏఐ ప్లస్ క్యాంపస్' ఏర్పాటు చేయనున్నట్లు బిట్స్ (బిర్లా ఇన్‌స్టిట్యూట్ -మిగతా 2లో

# విభేదాలు.. వివాదాలుగా మారకూడదు: చైనాకు జైశంకర్ సూచన

**(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,జూలై 14)**



విభేదాలు ఎప్పుడూ వివాదాలుగా మారకూడదని, అలాగే పోటీ.. సంఘర్షణగా మారకూడదని భారత విదేశాంగశాఖ మంత్రి జై శంకర్ అన్నారు. చైనా పర్యటనలో ఉన్న ఆయన.. ఆ దేశ విదేశాంగశాఖ మంత్రి వాంగ్ యీ తో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. టియాంజిన్ వేదికగా మంగళవారం నుంచి రెండు రోజుల పాటు జరగనున్న షాంఘై సహకార సంస్థసదస్సులో కీలక నిర్ణయాలు తీసుకోవాలని, మంచి ఫలితాలు రావాలని కోరుకున్నట్లు చెప్పారు. ఇరుదేశాల విదేశాంగశాఖ మంత్రుల సమావేశంలో జైశంకర్ మాట్లాడుతూ.. దూరదృష్టితో ఆలోచించి ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు."అక్టోబర్ 2024లో ఇరుదేశాల నేతల సమావేశం జరిగిన తర్వాత నుంచి ఇరుదేశాల మధ్య సంబంధాలు సానుకూల దిశలో ముందుకు సాగుతున్నాయి. బాధ్యతాయుతంగా మన రెండు దేశాలు దానిని కొనసాగించాలి. ఇటీవల కాలంలో పలు అంతర్జాతీయ వేదికల్లో కలిసేందుకు, వ్యూహాత్మక చర్చలు జరిపేందుకు అవకాశం లభించింది. ఇలా క్రమం తప్పకుండా సమావేశాలు ఏర్పాటు చేసుకొని పరస్పరం చర్చించుకుంటే రెండు దేశాలకూ మేలు జరుగుతుందని భారత్ ఆశిస్తోంది. భారత్, చైనా మధ్య దౌత్య సంబంధాలు ఏర్పడి ఈ ఏడాదితో 75 ఏళ్లు పూర్తవుతుంది. ఐదేళ్ల విరామం తర్వాత ప్రఖ్యాత మానసరోవర్ యాత్ర పునఃప్రారంభమైనందుకు సంతోషంగా ఉంది. ఈ విషయంలో చైనాకు కృతజ్ఞతలు చెబుతున్నా.ఇరుదేశాల మధ్య ఉద్రిక్తతల నేపథ్యంలో ద్వైపాక్షిక సంబంధాల విషయంలో గత 9 నెలల్లో కీలక పురోగతి సాధించాం. సరిహద్దు వెంబడి ఘర్షణ వాతావరణం లేకుండా చర్యలు తీసుకున్నాం. ద్వైపాక్షిక సంబంధాలు సజావుగా సాగుతున్నాయనడానికి ఇదే నిదర్శనం. ఉద్రిక్తతలను తగ్గించడంతో సహా సరిహద్దుకు -మిగతా 2లో

# అవకాశాల కోసం నేనెప్పుడూ పరుగెత్తలేదు

అశోక్ గజపతిరాజుకు గోవా గవర్నర్ పదవి
విజయనగరంలో ప్రెస్ మీట్ పెట్టిన అశోక్ గజపతిరాజు
తాను ఎప్పుడూ అవకాశాల వెంట పరిగెత్తలేదని వెల్లడి
ప్రజలు ఏ బాధ్యతలు అప్పగించినా నిజాయతీగా నిర్వర్తించానని ఉద్ఘాటన

**(షణ్ముఖ వెలుగు, అమరావతి,జూలై 14)**

తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు, కేంద్ర మాజీ మంత్రి పూసపాటి అశోక్ గజపతిరాజు గోవా గవర్నర్‌గా నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్రపతి ద్రౌపది ముర్మ్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా అశోక్ గజపతిరాజు-మిగతా 2లో



# తీవ్ర నిరాశలోనే వైకాపా నేతలు ఈ తరహా వ్యాఖ్యలు చేస్తున్నారు: యనమల

**(షణ్ముఖ వెలుగు, అమరావతి,జూలై 14)**

ముఖ్యమంత్రి చంద్రబాబును ఉద్దేశించి వైకాపా నేతలు చేస్తున్న వ్యాఖ్యలపై తెదేపా పొలిట్ బ్యూరో సభ్యుడు యనమల రామకృష్ణుడు ఆగ్రహం వ్యక్తం చేశారు. చంద్రబాబుపై పేర్ని నాని చేసిన కామెంట్లపై తీవ్ర అభ్యంతరం తెలిపారు. చంద్రబాబు ఉన్నంత కాలం.. తిరిగి అధికారంలోకి వచ్చే అవకాశం లేదన్న భావన జగన్, వైకాపా నేతలను తీవ్ర ఒత్తిడికి గురి చేస్తోందని ధ్వజమెత్తారు.

రాజకీయ ప్రత్యర్థులను తొలగించడం వైఎస్ కుటుంబానికి కొత్త కాదని అన్నారు. తనకు సీఎం పదవి ఇవ్వలేదన్న అక్కసుతో రోశయ్య, కిరణ్ కుమార్ రెడ్డి హయాంలో జగన్ అనైతిక రాజకీయాలకు పాల్పడ్డారని మండిపడ్డారు. "వైకాపా నేతలు చేసిన వ్యాఖ్యలు అమానుషమైనవి, నేరపూరితమైనవి. రాజకీయంగా తీవ్ర నిరాశలో ఉన్న ఆ పార్టీ నేతలు ఈ తరహా వ్యాఖ్యలు చేస్తున్నారు. ప్రజాస్వామ్య పద్ధతుల్లో పోరాడలేకే ఆ పార్టీ దాడులకు ప్రేరేపిస్తూ.. అశాంతి సృష్టించేందుకు ప్రయత్నాలు చేస్తోంది" అని యనమల మండిపడ్డారు.

ఆ విషయం పేర్ని నాని మరిచారా..? -మిగతా 2లో



# గవర్నర్‌గా అశోక్ గజపతిరాజు.. ఏపీ ప్రజలకు గర్వకారణం చంద్రబాబు

**(షణ్ముఖ వెలుగు, అమరావతి,జూలై 14)**

గోవా గవర్నర్‌గా నియమితులైన తెదేపా సీనియర్ నేత అశోక్ గజపతిరాజుకు ఏపీ సీఎం చంద్రబాబు అభినందనలు తెలిపారు. గవర్నర్‌గా ఆయన నియామకం ఏపీ ప్రజలకు గర్వకారణమన్నారు. గవర్నర్‌గా అశోక్‌ను నియమించిన రాష్ట్రపతి ద్రౌపది ముర్మ , ప్రధాని మోదీకి చంద్రబాబు కృతజ్ఞతలు తెలిపారు. అశోక్‌గజపతి విజయవంతంగా పదవీకాలం పూర్తి చేసుకోవాలని ఆకాంక్షించారు.

అశోక్ గజపతిరాజుకు మంత్రి లోకేశ్ అభినందనలు తెలిపారు. ఆయనకు ఈ గౌరవాన్ని అందించిన రాష్ట్రపతి, ప్రధానికి కృతజ్ఞతలు తెలిపారు. నిజాయతీ, నిబద్ధతతో గవర్నర్ పదవికి అశోక్ గజపతి వన్నె తెస్తారని విశ్వసిస్తున్నట్లు లోకేశ్ పేర్కొన్నారు. స్పీకర్ అయన్నపాత్రుడు కూడా అశోక్ గజపతికి శుభాకాంక్షలు తెలిపారు.

# నేటి నుంచి భారత్-అమెరికా వాణిజ్య చర్చలు..

**(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,జూలై 14)**

ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం కోసం భారత్-అమెరికా మధ్య నేటి నుంచి మరో విడత చర్చలు అమెరికాలోని వాషింగ్టన్‌లో మొదలుకానున్నాయి. ఇప్పటికే భారత వాణిజ్యశాఖ అధికారులతో కూడిన ఓ బృందం అక్కడికి చేరుకొంది. ఇక దీనిలో చీఫ్ నెగోషియేటర్‌గా వ్యవహరిస్తున్న వాణిజ్య శాఖ కార్యదర్శి రాజేష్ అగర్వాల్ మాత్రం బుధవారం ఈ బృందంతో చేరనున్నారు. నాలుగు రోజులపాటు జరగనున్న ఈ కీలక చర్చలు గురువారం ముగియనున్నాయి.

వ్యవసాయం, ఆటోమొబైల్ వంటి రంగాల్లో నెలకొన్న చిక్కుముడులను తొలగించడానికి ఇరు దేశాలకు చెందిన బృందాలు తీవ్రంగా యత్నిస్తున్నాయి. ఈ నేపథ్యంలో అమెరికా కూడా అదనపు టారిఫ్‌ల అమలును వాయిదా వేసిన విషయం తెలిసిందే. ఆగస్టు 1వ తేదీ వరకు పలు దేశాలకు గడువును పొడిగించింది. భారత్ ఈ చర్చల్లో పూర్తి స్థాయి ద్వైపాకిక్ష వాణిజ్య ఒప్పందం కోసం ప్రయత్నిస్తోంది. ఈ క్రమంలో ఆగస్టు నాటికి దీనిలో తొలివిడత డీల్‌ను కుదుర్చుకోవాలని.. ఆ తర్వాత కూడా చర్చలను కొనసాగించి పూర్తి స్థాయి ఒప్పందానికి రావాలని ప్రయత్నిస్తోంది.



భారత్ వ్యవసాయం, పాల ఉత్పత్తుల విషయంలో అమెరికాకు టారిఫ్‌ల్లో -మిగతా 2లో

# ఫైబర్ నెట్‌లో వైసీపీ కార్యకర్తల్ని నియమించి దోచుకున్నారు

ఇదే సమయంలో నాటి తప్పులను సరిదిద్ది భవిష్యత్‌ను తీర్చిదిద్దేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలి” అని సీఎం అన్నారు. ప్రస్తుతం 4,53,525 వరకు ఉన్న కనెక్షన్లను... తిరిగి 8 లక్షల నుంచి 10 లక్షలకు పెంచాలని సూచించారు.

**10 ఏళ్లలో కేంద్రం నుంచి రూ.1,900 కోట్లు**

భారత్ నెట్‌తో ఏపీ ఫైబర్ నెట్‌ను అనుసంధానించేందుకు ముఖ్యమంత్రి అనుమతించారు. ఈ ప్రోగ్రాంలో భాగంగా ఏపీ ఫైబర్ నెట్‌కు 2025 నుండి 2035 వరకు రూ.1,900 కోట్లు కేంద్ర ప్రభుత్వం మంజూరు చేయనుంది. చిత్తూరు, విశాఖపట్నం జిల్లాల్లోని 1,692 గ్రామ పంచాయతీల ఫైబర్ నెట్‌వర్క్‌ను లీనియర్ నుంచి రింగ్ ఆర్కిటెక్చర్‌కు మార్చేందుకు ముఖ్యమంత్రి ఆమోదం తెలిపారు. 480 కొత్త గ్రామ పంచాయతీలకు రింగ్ ఆర్కిటెక్చర్‌తో కనెక్టివిటీ కల్పిస్తారు. ఇందుకోసం మొత్తం రూ.430 కోట్లు కేంద్రం ఇస్తుంది. ఈ కార్యక్రమాల నిర్వహణ కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో కలిసి ఒక ప్రత్యేక వాహక సంస్థ ఏర్పాటు చేయాలని సీఎం సూచించారు.

**కనెక్షన్లు పెంచడంపై ప్రత్యేక దృష్టి**

రాష్ట్ర స్థాయి పెట్టుబడి వ్యయం, నిర్వహణ వ్యయం పైనా సమీక్షలో ముఖ్యమంత్రి చర్చించారు. అలాగే గత ప్రభుత్వ హయాంలో కనెక్షన్ల తగ్గుదలకు గల కారణాలను విశ్లేషించారు. 2014%--%19లో రూ. 149కి ట్రిపుల్ ప్లే ద్వారా 150 ఛానెళ్లతో సేవలు అందించగా, 2019-24లో నెల వారీ చార్జీలను రూ.350కి పెంచడంతో పాటు నాణ్యత లేని ప్రసారాలు అందించడం వల్ల కనెక్షన్లు తగ్గినట్టు అధికారులు తెలిపారు. ఫైబర్ నెట్‌కు సెట్ టాప్ బాక్స్ సరఫరాదారుల ఎంపికను తక్షణమే పూర్తి చేయాలని, కొత్త బాక్స్‌లను తీసుకున్న స్థానిక కేబుల్ ఆపరేటర్ తో ఆదాయానికి సంబంధించిన విధానాన్ని పునః సమీక్షించాలని సూచించారు. దూర ప్రాంతాల్లో సెట్ టాప్ బాక్స్ సరఫరా కోసం ప్రైవేట్ సంస్థలను కూడా భాగస్వాములుగా తీసుకోవాలని అన్నారు.

**12,946 పంచాయతీలకు ఫైబర్ నెట్**

గ్రామ పంచాయతీలను నెట్ అనుసంధానంలో రాష్ట్రం దేశంలోనే ప్రథమ స్థానంలో ఉంది. రాష్ట్రంలో ఇప్పటివరకు 12,946 గ్రామ పంచాయతీలకు ఫైబర్ నెట్ సౌకర్యం కల్పించడం జరిగింది. 104 ప్రభుత్వ సంస్థలు-కార్యాలయాలకు ఫైబర్ నెట్ కనెక్షన్లు ఉన్నాయి. ప్రస్తుతం 5 ప్యాకేజీల రూపంలో గృహాలకు ఫైబర్ నెట్ కనెక్షన్లు అందిస్తున్నారు. 21,000 కంటే ఎక్కువ సంస్థలు హై-స్పీడ్ బ్రాడ్ బ్యాండ్‌ను పొందుతున్నాయి. 175 టెలికాం టవర్స్ తో లింక్ చేశారు. దీనిని మరింత అభివృద్ధి చేసే దిశగా రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. 442 ఉద్యోగులు, అధికారులు ప్రస్తుతం సంస్థలో పనిచేస్తున్నారు.

**ఫైబర్ నెట్ విస్తరణలో దేశంలోనే టాప్**

రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటివరకు 78,355 కి.మీ. మేర ఫైబర్ నెట్ విస్తరించగా, మొత్తం 2 లక్షల కి.మీ. మేర ఫైబర్ నెట్ లైన్ వేయాలనేది ప్రభుత్వ లక్ష్యం. ఫైబర్ నెట్ విస్తీర్ణంలో ఆంధ్రప్రదేశ్ దేశంలోని అన్ని రాష్ట్రాల కన్నా ముందుంది. ఆంధ్రప్రదేశ్ తర్వాత స్థానంలో మహారాష్ట్ర 50,481 కి.మీ., తమిళనాడు 49,616 కి.మీ., గుజరాత్ 35,246 కి.మీ., తెలంగాణ 29,143 కి.మీ. మేర ఫైబర్ నెట్ కలిగి ఉన్నాయి.

# అమరావతిలో బిట్స్ ‘ఏఐ ప్లస్ క్యాంపస్’

ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్సెస్) విశ్వవిద్యాలయ కులపతి, పారిశ్రామికవేత్త కుమారమంగళం బిర్లా తెలిపారు. అమరావతి క్యాంపస్‌ను ఆధునిక సాంకేతిక విద్యాకేంద్రంగా తీర్చిదిద్దుతామని.. కృత్రిమ మేధ, డేటా సైన్స్, రోబోటిక్స్, కంప్యుటేషనల్ లింగ్విస్టిక్స్, సైబర్ ఫిజికల్ సిస్టమ్స్ తదితర

## మొదటి పేజీ తరువాయి

కోర్సులకు ప్రాధాన్యం ఇస్తామన్నారు. స్మార్ట్, సుస్థిర మౌలిక సౌకర్యాలతో రెండుదశల్లో 7వేల మంది విద్యార్థులకు అవకాశం కల్పించేలా కేంద్రాన్ని తీర్చిదిద్దుతామని, 2027 నుంచి ప్రవేశాలు ప్రారంభిస్తామని వెల్లడించారు. పిలానీలో ఆదివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.. ‘అమరావతిలో వచ్చే ఐదేళ్లలో రూ.1,000కోట్ల పెట్టుబడి పెడతాం. పిలానీ, హైదరాబాద్, గోవా క్యాంపస్‌ల విస్తరణకు ప్రాజెక్టు విస్తార్ కింద రూ.1,200 కోట్లు ఖర్చు చేస్తాం. అక్కడ విద్యార్థుల సంఖ్యను 2030-31 నాటికి 26వేలకు పెంచుతాం’ అని తెలిపారు.

చంద్రబాబు దార్శనికతకు అనుగుణంగా ‘అమరావతిలో బిట్స్ క్యాంపస్ ఉండాలనేది సీఎం చంద్రబాబు ఆలోచన. తక్కువ ధరకే భూములిచ్చారు. ఈక్యాంపస్ ఆయన దార్శనికతను ప్రతిబింబించేలా ఉంటుంది. ఇప్పటికే నిర్మాణ పనులు మొదలయ్యాయి. ఆర్కిటెక్చర్ ఎంపిక చివరిదశలో ఉంది. గ్రీన్‌బిల్డింగ్స్, పునరుత్పాదక విద్యుత్తు విధానాలతో నిర్మాణాలు చేస్తాం. ఐఓటీ, ఏఐ ఆధారిత సేవలతో డిజిటల్ ఫస్ట్ క్యాంపస్‌గా రూపుదిద్దుకుంటుంది. దేశంలో ఇప్పటివరకు ఎక్కడా ఇలాంటి క్యాంపస్ లేదు. దేశంలో ఉన్నతవిద్య దిశను మార్చే అడుగుగా క్యాంపస్‌ను తీర్చిదిద్దుతాం. ఇన్నోవేషన్, ఇంటర్ డిసిప్లినరీ లెర్నింగ్‌కు ఇది కేంద్రంగా మారుతుంది. పారిశ్రామిక సహకారంతో ఏఐ, ఎమర్జింగ్ టెక్నాలజీలపై దృష్టిసారిస్తుంది. ప్రపంచ భాగస్వాములతో కలిసి ఈ తరం టాలెంట్‌ను భారత్ కోసం, ప్రపంచం కోసం తయారుచేస్తుంది. అండర్ గ్రాడ్యుయేట్, ట్రైనింగ్ కోర్సులకు జనరేటివ్ ఏఐ, స్మార్ట్ సిటీస్, ఏఐ ఫర్ హెల్త్‌కేర్ విభాగాల్లో ప్రత్యేక కోర్సులు ఉంటాయి. అమరావతిలో రెండేళ్లు, విదేశీ విశ్వవిద్యాలయాల్లో రెండేళ్లు అభ్యసించేలా డిజైన్ చేస్తున్నాం. జాయింట్ పీహెచ్‌డీలు చేయొచ్చు’ అని వివరించారు.

**దేశంలోనే మొదటి ఏఐ క్యాంపస్‌గా అమరావతి**

‘అమరావతి క్యాంపస్ దేశంలోనే మొదటి ఏఐ క్యాంపస్ కాబోతోంది. కంప్యూటర్ సైన్స్‌లో అన్ని ముఖ్యమైన ప్రోగ్రామ్స్ అక్కడ ఉంటాయి. దీనితోపాటు వివిధ మైనర్ ప్రోగ్రామ్స్ అందుబాటులోకి తెస్తున్నాం. కృత్రిమమేధలో అన్ని బేసిక్ కాన్సెప్ట్స్ నేర్చుకుంటారు. వ్యవసాయం నుంచి వాతావరణం, ఆరోగ్య సంరక్షణ వరకు అన్ని రంగాల కోర్సులకు ప్రణాళికలు రూపొందిస్తున్నాం. వివిధ దేశాల విశ్వవిద్యాలయాలతో ఒప్పందం కుదుర్చుకుంటున్నాం. అమరావతిలోని ఏఐ ప్లస్ క్యాంపస్‌లో ఎన్నో ఆసక్తికరమైన విధానాలు అమలు కాబోతున్నాయి’ అని ఉపకులపతి వి.రామగోపాలరావు ఈ సందర్భంగా పేర్కొన్నారు.

# అశోక్ గజపతిరాజుకు గవర్నర్ పదవి.. పవన్ కల్యాణ్ ఏమన్నారంటే...!

ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆయనకు సోషల్ మీడియా వేదికగా శుభాకాంక్షలు తెలిపారు. సుదీర్ఘ రాజకీయ అనుభవం కలిగిన అశోక్ గజపతిరాజు, గవర్నర్‌గా రాజ్యాంగ బాధ్యతలను నిష్ఠగా నిర్వహిస్తూ పదవికి వన్నె తెస్తారని పవన్ కల్యాణ్ ఆశాభావం వ్యక్తం చేశారు. “టీడీపీ సీనియర్ నాయకుడు పూసపాటి అశోక్ గజపతి రాజు గారు గోవా గవర్నర్‌గా ఎంపిక కావడం సంతోషకరం. ఆయన తమ అనుభవంతో రాజ్యాంగ పరిరక్షణ బాధ్యతలను నిర్వహించి, పదవికి కీర్తి తెస్తారని ఆశిస్తున్నాను” అని పవన్ కల్యాణ్ సోషల్ మీడియాలో పేర్కొన్నారు. అశోక్ గజపతిరాజు రాజకీయ జీవితంలో విశేష సేవలు అందించిన నాయకుడిగా గుర్తింపు పొందారు. ఆయన గవర్నర్‌గా నియామకం కూటమి ప్రభుత్వంలో, తెలుగుదేశం పార్టీ వర్గాల్లో ఆనందాన్ని నింపింది.

# అవకాశాల కోసం నేనెప్పుడూ పరుగెత్తలేదు

విజయనగరంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, తనకు ఈ అవకాశం కల్పించిన రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ప్రధానమంత్రి నరేంద్ర మోదీలకు కృతజ్ఞతలు తెలిపారు. అశోక్ గజపతిరాజు మాట్లాడుతూ, “నా రాజకీయ జీవితంలో నేను ఎప్పుడూ అవకాశాల వెంట పరిగెత్తలేదు. పార్టీ నాయకత్వం, ప్రజలు నాకు ఏ బాధ్యత అప్పగించినా దానిని శ్రద్ధగా, నిబద్ధతతో నిర్వహించాను. గోవా గవర్నర్‌గా నియమితులవడం నాకు లభించిన గౌరవంగా భావిస్తున్నాను. ఈ పదవిలో గోవా రాష్ట్ర అభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి కృషి చేస్తాను” అని పేర్కొన్నారు.

తన రాజకీయ జీవితంలో ఎన్నో ఒడిదొడుకులను ఎదుర్కొన్నానని, అయినప్పటికీ ప్రజా సేవకే ప్రాధాన్యత ఇచ్చానని తెలిపారు. “విజయనగరం రాజవంశం నుంచి వచ్చిన నేను, రాజకీయాల్లోకి వచ్చినప్పటి నుంచి ప్రజల కోసం పనిచేయడమే నా లక్ష్యంగా పెట్టుకున్నాను. గోవా గవర్నర్‌గా కూడా ఆ లక్ష్యంతోనే ముందుకు సాగుతాను” అని అన్నారు. గతంలో కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రిగా పనిచేసిన అనుభవాన్ని గుర్తు చేస్తూ, ఆ సమయంలో తాను చేపట్టిన పనులు దేశ విమానయాన రంగంలో ముఖ్యమైన మార్పులను తెచ్చాయని ఆయన తెలిపారు. “నా అనుభవాన్ని, నైపుణ్యాన్ని గోవా రాష్ట్ర ప్రజల కోసం ఉపయోగిస్తాను. రాష్ట్ర అభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో కలిసి పనిచేస్తాను” అని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా, అశోక్ గజపతిరాజు గోవా గవర్నర్‌గా నియమితులవడం ఆంధ్రప్రదేశ్ ప్రజలకు గర్వకారణమని, ఆయన నాయకత్వంలో గోవా మరింత అభివృద్ధి సాధిస్తుందని రాష్ట్ర నాయకులు ఆకాంక్షించారు.

# నేటి నుంచి భారత్-అమెరికా వాణిజ్య చర్చలు..

రాయితీలు ఇవ్వడానికి ఇష్టపడటంలేదు. అసలు భారత్ ఈ రంగాల్లో ఏ దేశానికి ఎలాంటి రాయితీలు కల్పించలేదు. ఇక మరోవైపు 26 శాతం టారిఫ్‌లను అమెరికా తొలగించాలని కూడా బలంగా కోరుతోంది. ఇక స్టీల్‌పై 50శాతం, ఆటో సెక్టార్‌పై 25శాతం పన్ను తొలగించాలని కోరుతుంది.

# తీవ్ర నిరాశలోనే వైకాపా నేతలు ఈ తరహా వ్యాఖ్యలు చేస్తున్నారు: యనమల

: అనిత

ఉదయం నిద్రలేస్తూనే నాలుగు రకాల మందులు వాడుతూ.. పది సంతకాలు పెట్టడానికి చేతులు వణికే వారు చంద్రబాబు వయసు గురించి మాట్లాడుతున్నారని హోం శాఖ మంత్రి అనిత మండిపడ్డారు. తనకు వయసైపోయి ఎన్నికల్లో పోటీకి కుమారుడిని దింపిన విషయం పేర్ని నాని మరిచారా..? అని నిలదీశారు. పేర్ని నాని దిగజారి ఎలాంటి మాటలు మాట్లాడుతున్నారో ప్రజలు గ్రహించాలని కోరారు. రెచ్చగొట్టే వ్యాఖ్యలతో పబ్బం గడుపుకోవాలని చూసే వారిని ఉపేక్షించబోమని మంత్రి అనిత హెచ్చరించారు.

# విభేదాలు.. వివాదాలుగా మారకూడదు చైనాకు జైశంకర్ సూచన

సంబంధించిన ఇతర అంశాలను పరిష్కరించాల్సిన అవసరం ఉంది. అర్థికంగా రెండు బలమైన దేశాలు కలిసి ముందుకు వెళ్తే.. త్వరితగతిన అభివృద్ధి సాధించేందుకు అవకాశం ఉంటుంది. భారత్, చైనా మధ్య స్థిరమైన సంబంధాలు ప్రపంచానికే మేలు చేస్తాయి.” అని జై శంకర్ తెలిపారు. మంగళవారం జరగనున్న ఎస్‌సీవో సమావేశంలో ముఖ్యంగా తీవ్రవాదం, వేర్పాటువాదం, ఉగ్రవాదం అనే అంశాలపై చర్చించాల్సిన అవసరం ఉందని జైశంకర్ పేర్కొన్నారు.

ఉగ్రవాదాన్ని అణిచివేయాలన్న కృతనిశ్చయంతో భారత్ ఉందని పునరుద్ఘాటించారు. విదేశాంగశాఖ మంత్రిగా ఇరుదేశాల మధ్య సంబంధాలను బలోపేతం చేయాల్సిన బాధ్యత వాంగ్ యీ పైనా ఉందని జైశంకర్ తెలిపారు. నిర్మాణాత్మకమైన, భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకొని ఎస్‌సీవోలో చర్చలు సాగుతాయని ఆశిస్తున్నట్టు చెప్పారు.

# ఏపిపిఎస్‌సి పరీక్షలకు పకడ్బందీగా ఏర్పాట్లు చేపట్టాలి

## జిల్లా రెవెన్యూ అధికారి చిన ఓబులేసు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 14)

ఈ నెల 15వ తేదీ నుండి 23 తేదీ వరకు జరగనున్న ఏపిపిఎస్‌సి పరీక్షలకు ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా పకడ్బందీగా ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా రెవెన్యూ అధికారి చిన ఓబులేసు, అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లోని తమ ఛాంబర్‌లో జిల్లా రెవెన్యూ అధికారి చిన ఓబులేసు, సంబంధిత అధికారులతో సమావేశమై ఈ నెల 15వ తేదీ నుండి 23 తేదీల్లో జరగనున్న ఏపిపిఎస్‌సి పరీక్షల ముందస్తు ఏర్పాట్లు పై సమీక్షించి దిశానిర్దేశం చేసారు. లెక్చరర్స్, జూనియర్ లెక్చరర్స్ ఉద్యోగాల భర్తీకి ఎపిపిఎస్‌సి ఆన్‌లైన్ ద్వారా పరీక్ష నిర్వహించనుందని తెలిపారు. ఉదయం 9.30 నుంచి 12 గంటలు వరకు, మధ్యాహ్నం 2.30 నుంచి 5 గంటలు వరకు పరీక్ష జరుగుతుందని చెప్పారు. జిల్లాలోని మొత్తం 6 సెంటర్స్‌లో పెద్దారవీడు మండలలోని దేవరాజుగట్టు వద్ద గల కృష్ణ చైతన్య ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, సైన్సెస్ నందు, మార్కాపురంలోని డాక్టర్ సామ్యూల్ జార్జ్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్, టెక్నాలజీ నందు, ఒంగోలు నగరంలోని బ్రిలియంట్ కంప్యూటర్ ఎడ్యుకేషన్ నందు, వల్లూరులోని రైజ్ కృష్ణ సాయి ప్రకాశం గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ నందు, రైజ్ క్రిష్ణ సాయి గాంధీ గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్ నందు, ఒంగోలు నేషనల్ కౌన్సిల్ ఫర్ చర్చ్ సోషల్ యాక్షన్ ఇండియా నందు పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పరీక్షకు హాజరవుతున్న అభ్యర్థులను ఉదయం 8 నుంచి 9 గంటలు వరకు, మధ్యాహ్నం 1 గంట నుంచి 2 గంటలు వరకు మాత్రమే పరీక్షా కేంద్రాల్లోకి అనుమతించడం జరుగుతుందని తెలిపారు. వారు హాల్ టిక్కెట్‌తోపాటు ఏదైనా గుర్తింపు కార్డును కూడా తప్పనిసరిగా తీసుకురావాలి చెప్పారు. సెల్‌ఫోన్లు, ఇతర ఎలక్ట్రానిక్ వాచీలు, పరికరాలను ఎట్టి పరిస్థితిలోనూ అనుమతించడం జరగదని స్పష్టం చేశారు. పరీక్షా కేంద్రాలవద్ద తగిన పోలీసు బందోబస్తు, వైద్య శిబిరాలు, తాగునీటి సదుపాయాన్ని ఏర్పాటు చేయాలని చెప్పారు. శానిటేషన్ ఏర్పాట్లు పటిష్టంగా చేపట్టాలని మునిసిపల్ మరియు పంచాయతీ రాజ్ శాఖ అధికారులను ఆదేశించారు. నిరంతరాయ విద్యుత్ సరఫరా ఉండాలని ఆదేశించారు. పరీక్షల నిర్వహణలో ఛీఫ్ సూపరింటిండెంట్లదే కీలక బాధ్యత అని డిఆర్‌ఓ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఎపిపిఎస్‌సి సెక్షన్ ఆఫీసర్ విజయకుమార్, డిపిఓ వెంకట నాయుడు, పోలీసు, రెవెన్యూ, వైద్యారోగ్యశాఖ ప్రతినిధులు, ఛీఫ్ సూపరింటిండెంట్లు, లైజనింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ఖతార్ దేశంలోని వెల్డర్స్ ఉద్యోగ అవకాశాలకు దరఖాస్తుల ఆహ్వానం

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 14)

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఖతార్ దేశంలోని వెల్డర్స్ ఉద్యోగ అవకాశాలకు అర్హులైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ జె రవి తేజ యాదవ్ తెలిపారు. వెల్డర్స్ ఉద్యోగానికి అప్లై చేసే అభ్యర్థులకు వయస్సు 24 నుంచి 45 సంవత్సరాల లోపు ఉండాలి. ఐటీఐ లేదా ఐటీసీ విద్యార్హత ఉండి నాలుగు సంవత్సరాల అనుభవం ఉండాలన్నారు. టీఐజీ లేదా ఏఆర్సీ మల్టీవెల్డర్ ఉద్యోగానికి ఎంపికైనవారికి రూ.52 వేల నుంచి రూ 61,500, టీఐజీ లేదా ఏఆర్సీ వెల్డర్ ఉద్యోగానికి రూ.42,500 నుంచి రూ.52వేల వరకు వేతనాలు ఇస్తారన్నారు. కాంట్రాక్ట్ కాలం రెండేళ్లు ఉంటుందన్నారు. ఉచిత వసతి, భోజనం, వైద్య సదు పాయాలు, రవాణా సౌకర్యం, స్వదేశానికి ఒక్కసారి వచ్చి పోవ టానికి టిక్కెట్ సౌకర్యం ఉంటుందన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు పాస్‌పోర్టులు, అనుభవం సంబంధిత విద్యా ధృవపత్రాలతో జులై 25 వ తేదీలోగా రిజిస్ట్రేషన్ కొరకు వెబ్సైట్‌లో నమోదు చేసుకోవాలన్నారు. పూర్తి వివరాలకు 8125215216, 9988853335, 8712655686, 8790118349, 8790117279 నెంబర్లను సంప్రదించాలన్నారు.

# ఎన్డీఏ ప్రభుత్వం సమర్థుడైన వ్యక్తిని గవర్నర్ స్థానానికి ఎంపిక చేయడం తెలుగుజాతికే గర్వకారణం

## యాగంటి మల్లికార్జునరావు




(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, జులై 14)

సీనియర్ నాయకుడికి సముచిత గౌరవం దక్కేలా చేసిన టీడీపీ జాతీయ అధ్యక్షులు, ముఖ్యమంత్రి చంద్రబాబుకు మాచర్ల మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ యాగంటి మల్లికార్జునరావు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సోమవారం యాగంటి మాచర్ల పట్టణంలోని తన కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఎన్డీఏ ప్రభుత్వం సమర్థుడైన వ్యక్తిని సరైన స్థానానికి ఎంపిక చేయడం తెలుగుజాతికే గర్వకారణం టీడీపీ సీనియర్ నాయకులు, పొలిట్ బ్యూరోసభ్యులు, మాజీకేంద్రమంత్రి, మాజీ పార్లమెంట్ సభ్యులు పూసపాటి అశోక్ గజపతి రాజును గోవారాష్ట్ర గవర్నర్ గా నియమించడం మిక్కిలి ఆనందాన్నిచ్చింది. సీనియర్ నాయకుడికి సముచిత స్థానం దక్కడంలో కీలక భూమిక పోషించిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడి కి ప్రత్యేక అభినందనలు తెలియచేస్తున్నాను. మోదీ నాయకత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం సమర్థుడైన వ్యక్తిని సరైన స్థానానికి ఎంపిక చేయడం నిజంగా తెలుగుజాతికే గర్వకారణం. స్వర్గీయ ఎన్టీఆర్ మంత్రివర్గంలో ఎక్సైజ్, వాణిజ్యశాఖ మంత్రిగా, చంద్రబాబు కేబినెట్ లో ఆర్థిక, రెవెన్యూ మంత్రిగా, మోదీ హయాంలోనే కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రిగా పనిచేసిన గొప్ప అనుభవజ్ఞుడు అశోక్ గజపతిరాజు. 36 ఏళ్ల సుదీర్ఘ రాజకీయ జీవితంతో పాటు, వ్యక్తిగత జీవితంలోనూ ప్రజాసేవకే ప్రాధాన్యమిచ్చిన మానవతా వాది. పూసపాటి వంశీయుల పేరు ప్రతిష్ఠలు, గౌరవ మర్యాదలు మరింత ఇనుమడించేలా వారి పూర్వీకులు చేపట్టిన ప్రతి కార్యాన్ని నేటికీ నిర్విరామంగా కొనసాగిస్తున్న గొప్ప వ్యక్తి. తనకున్న అనుభవం. ప్రజాసమస్యలు, పరిపాలనపై ఉన్న అవగాహనతో అశోక్ గజపతిరాజు గవర్నర్ పదవికే వన్నె తీసుకొస్తారనడం ఎంత మాత్రం అతిశయోక్తి కాదు” వారి యొక్క సొంత నిధులతో సొంత భూములలో దేవాలయాలు, కాలేజీల ద్వారా సేవా కార్యక్రమాలు ఎన్నో చేశారు. ఈ సమావేశంలో తిక్క కొండల్, దుర్బకుల ప్రసాద్, బ్రహ్మం, గాజుల అంజనేయులు, మస్తాన్, బొట్టు కోటేశ్వరరావు, శివ, తదితరులు పాల్గొన్నారు.

# తిరుమల శ్రీవారిని దర్శించుకున్న వరికూటి నాగరాజు



(షణ్ముఖ వెలుగు, పొదిలి, జులై 14)

తిరుమలలో కలియుగ దైవం శ్రీ వేంకటేశ్వరస్వామి వారిని జనసేన పార్టీ కనిగిరి నియోజకవర్గ పాయింట్ ఆఫ్ కాంటాక్ట్ వరికూటి నాగరాజు సోమవారం ఉదయం విఐపి బ్రేక్ దర్శనం ద్వారా దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు ఆలయ మర్యాదలతో ఆయనకు స్వాగతం పలికారు. అనంతరం ఆయనకు స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేశారు.



ప్రజల అవసరాలకు తగినట్లుగా నాణ్యమైన విద్యుత్ సరఫరా

రాష్ట్ర మంత్రులు గొట్టిపాటి, డోలా

4

షణ్ముఖ వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక
ప్రకాశం

# ఎమ్మెల్యే కందులకు నాయకులకు మధ్య అంతరం పెంచుతున్న కమిషనర్





- సమస్యలను పక్కదారి పట్టిస్తున్న వైనం
- నాయకుల పై ఎమ్మెల్యేకు చాడీలు చెబుతున్న పరిస్థితి
- ఆరు సార్లు కలిసిన నీరు ఇవ్వకపోవడంతో రోడ్డెక్కిన రామ్‌నగర్ వాసులు
- కావాలనే బూత్ ఇన్‌ఛార్జి ధర్నా చేయించాడని ఎమ్మెల్యేకు చాడీలు చెప్పిన కమిషనర్
- ఈగలపాడులో బూత్ ఇన్‌ఛార్జి ముని శ్రీనివాస్‌ను నిలదీసిన ఎమ్మెల్యే
- అసలు విషయం తెలుసుకుని అవాక్కయిన ఎమ్మెల్యే
- కమిషనర్ మరోలా చెప్పాడేంటని బూత్ ఇన్‌ఛార్జిని ప్రశ్నించిన వైనం
- ధర్నా చేయించాడనే అక్కసుతో అక్రమ సాగర్‌నీటి కుళాయి ఉందంటూ అధికార పార్టీ బూత్ ఇన్‌ఛార్జి ఇంటికున్న అక్రమ సాగర్ కుళాయి కట్ చేసిన కమిషనర్
- అదే వీధిలో మరెన్నో అక్రమ కనెక్షన్‌లు ఉన్నా వాటి వైపు కన్నెత్తి చూడని పరిస్థితి
- కమిషనర్ తీరు ఇలాగే ఉంటే రాబోయే రోజుల్లో ఎమ్మెల్యే కందులకు మరింత చెడ్డ పేరు రావడం ఖాయం



(షణ్ముఖ వెలుగు, పొదిలి, జులై 14)

గత వైసీపీ ప్రభుత్వంలో అధికారులు అధికారపార్టీ నాయకులకు చిన్న చిన్న సమస్యలను ఎమ్మెల్యే వరకు పోకుండానే పరిష్కరించారు. కానీ కూటమి ప్రభుత్వంలో అందుకు పూర్తి భిన్నంగా జరుగుతోంది. పొదిలి మండలంలో నాయకులకు విలువ లేకుండా చేస్తున్నారు అధికారులు. ప్రధానంగా పొదిలి నగర పంచాయతీలో కమిషనర్ తీరు చూస్తే ఔరా అనిపిస్తుంది. కేవలం అధికారపార్టీ నాయకులకే చుక్కలు చూపిస్తున్నారు. ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డికి స్థానిక నేతలకు అంతరం పెంచడంలో తనదైన శైలిలో కమిషనర్ వ్యవహరిస్తున్నాడని అధికార పార్టీ నేతలు ఆరోపిస్తున్నారు. పట్టణంలో ఆక్రమణల పేరుతో తనకిష్టం వచ్చిన చోట తొలగించడం లేకుంటే నాలుగు రోజులు ఆ వైపు కన్నెత్తి కూడా కమిషనర్ చూడడం లేదు. ఎమ్మెల్యేకు స్థానిక నాయకుల పై చాడీలు బాగా నూరిపోస్తున్నారని నాయకులు బాహాటంగానే ఆరోపిస్తున్నారు. వాస్తవానికి గత వైసీపీ ప్రభుత్వంలో పట్టణంలో తాగునీటి సమస్య లేకుండా ఉండేందుకు నిరంతరం ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేశారు. నేడు ఆ పరిస్థితి లేదు. పైగా ఈ విషయంలో నాయకులు ఏఈ ని మా వార్డుల్లో నీటి సమస్య ఉంది ట్యాంకర్ ఏర్పాటు చేయాలని కోరితే ఏమీ మీకు డబ్బులు లేవా...ట్యాంకర్ తోలితే వచ్చే రూ.10 వేల కోసం ట్యాంకర్ కావాలని అడుగుతున్నారా అని ఎదురు దాడికి దిగిన సందర్భం కూడా లేకపోలేదు. అసలు ఈ అధికారి ఏ నాడు పైసా లంచం తీసుకోకుండా బిల్లులు చేశాడా అంటే కాదనే సమాధానమే కాంట్రాక్టర్ల నుంచి వినిపిస్తుంది. నేటికి కూడా పొదిలి నగర పంచాయతీలో విచ్చలవిడిగా లంచాలు జేబుల్లో వేసుకుంటున్నారనే ఆరోపణలు లేకపోలేదు. ఇదంతా ఒకెత్తు అయితే కమిషనర్ మాత్రం అభివృద్ధి పేరుతో వ్యాపారులను తీవ్రంగా ఇబ్బందులపాలు చేస్తున్నారని అటు ప్రజలు, ఇటు అధికార పార్టీ నాయకులు కూడా ఆరోపించడం గమనార్హం. కనిగిరి నియోజకవర్గంలో ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశాలతో ఒకప్పటి పొదిలి నగర పంచాయతీ కమిషనర్ డానియేల్ జోసఫ్ కేవలం 15 రోజుల్లో కనిగిరి పట్టణంలోని ఆక్రమణలన్నింటిని తొలగించి ఆ ప్రాంతాలను చదును చేసి ట్రాఫిక్ సమస్యకు పరిష్కారం చూపారు. కాని పొదిలి నగర పంచాయతీలో మాత్రం 80 రోజులు దాటుతున్నా ఇంకా చాలా ప్రాంతాల్లో ఆక్రమణల తొలగింపు జరగలేదు. రెండు రోజులు ఆక్రమణలు తొలగిస్తే నాలుగు రోజులు మౌనంగా ఉండడం పంచాయతీ అధికారుల తీరుగా మారింది. నాలుగు రోజుల క్రితం రామ్‌నగర్ ప్రాంతంలో మహిళలు సాగర్ నీటి కోసం రోడ్డెక్కారు. పది రోజులు దాటుతున్నా తమకు నీరు అందడం లేదని భగ్గుమన్నారు. సమస్యను పరిష్కరించాల్సిన కమిషనర్ ఆ దిశగా చర్యలు తీసుకోకపోగా స్థానిక నాయకుల పైనే ఎమ్మెల్యేకు లేని పోని మాటలు నూరిపోశారు. ఈ విషయంలో బూత్ ఇన్‌ఛార్జి ముని శ్రీనివాసులు ఐదు, ఆరు సార్లు కమిషనర్‌ను కలిసి రామ్‌నగర్ ప్రజలు ఎదుర్కొంటున్న నీటి సమస్యను ఆయన దృష్టికి తీసుకెళ్ళారు. అయితే అందుకు కమిషనర్ స్పందించిన దాఖలాలు లేవు. సమస్య తమది కాదన్నట్లుగా వ్యవహరించడంతో స్థానిక రామ్‌నగర్ వాసులు మాకు మంచినీటి సమస్య రాకుండా చూస్తామని చెప్పి ఓట్లు వేయించుకున్నారు కాని నేడు గత వైసీపీ ప్రభుత్వం అందించిన స్థాయిలో కూడా నీటిని అందించలేకపోతున్నారని, రాబోయే ఎన్నికల్లో మీరు ఓట్లు ఎలా అడుగుతారో చూస్తామని నాయకులను హెచ్చరిస్తున్నారు. వైసీపీ ప్రభుత్వంలో కూడా తాము నీటి కోసం ఎప్పుడు ఇంతలా ఇబ్బందులు పడలేదని బూత్ ఇన్‌ఛార్జి పై నిప్పులు చెరిగారు. అయితే (తరువాయి 4లో...)

## వైసీపీ ప్రభుత్వ తప్పిదాలతోనే కరెంట్ కష్టాలు

వ్యవస్థలను గాడిలో పెడుతున్న కూటమి ప్రభుత్వం

గ్రామీణ ప్రాంతాల్లోనూ 24 గంటల విద్యుత్ సరఫరాకు కృషి

వ్యవసాయానికి పగటి పూటే 9 గంటల నిరంతర విద్యుత్

కొత్త సబ్ స్టేషన్ల నిర్మాణంతో లోడ్ కష్టాలకు చెక్

ప్రకాశం జిల్లా పర్యటనలో

ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్



(షణ్ముఖ వెలుగు బ్యూరో, ప్రకాశం, జులై 14)

వైసీపీ ప్రభుత్వం గత ఐదేళ్లుగా చేసిన తప్పిదాలతోనే రాష్ట్రానికి కరెంట్ కష్టాలు వచ్చాయని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ విమర్శించారు. ప్రకాశం జిల్లా, కనిగిరి గార్లపేట రోడ్డులో రూ. 3.80 కోట్లతో నిర్మించనున్న 33/11 కేవీ సబ్ స్టేషన్ కు మంత్రి డీబీవీ స్వామితో కలిసి సోమవారం మంత్రి గొట్టిపాటి శంకు స్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి మాట్లాడుతూ పెరుగుతున్న విద్యుత్ వినియోగానికి అనుగుణంగా ప్రజలు ఇబ్బందులు పడకుండా రాష్ట్ర వ్యాప్తంగా సబ్ స్టేషన్ల నిర్మాణం చేపట్టినట్లు వివరించారు. ఉమ్మడి ప్రకాశం జిల్లాలోనే ఇప్పటి వరకు 12 సబ్ స్టేషన్ల నిర్మాణానికి అనుమతులు మంజూరు చేశామన్నారు. ముఖ్యంగా (తరువాయి 4లో...)

## ఢిల్లీలో మెరిసిన కుప్పడం సిల్క్

ఓడిఓపి అవార్డు అందుకున్న జిల్లా కలెక్టర్

భారత్ మండపంలో జరిగిన ఓడిఓపి అవార్డుల కార్యక్రమం

జాతీయ స్థాయిలో మొదటి స్థానం దక్కించుకున్న చీరాల సిల్క్ చీరలు

కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ నుంచి

అవార్డు అందుకున్న కలెక్టర్ వెంకట మురళి



(షణ్ముఖ వెలుగు బ్యూరో, బాపట్ల, జులై 14)

బాపట్ల జిల్లా చీరాల సిల్క్ చీరలు తమదైన ప్రత్యేకతతో దేశవ్యాప్తంగా గుర్తింపు పొందాయి. న్యూఢిల్లీలోని భారత్ మండపంలో సోమవారం ఘనంగా నిర్వహించిన 'ఒక జిల్లా – ఒక ఉత్పత్తి (ఓడిఓపి)' అవార్డుల ప్రధానోత్సవంలో చీరాల కుప్పడం చీరలు ఎంపికై, జిల్లాకు అరుదైన గౌరవాన్ని తీసుకొచ్చాయి. కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో జరిగిన ఈ

## రైతులకు పగటిపూట నిరంతరాయంగా 9 గంటల పాటు విద్యుత్



(షణ్ముఖ వెలుగు, దర్శి ఇన్‌ఛార్జి, జులై 14)

రైతులకు పగటిపూట నిరంతరాయంగా తొమ్మిది గంటలపాటు నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ చెప్పారు. కురిచేడు మండలం కల్లూరు గ్రామంలో 90 సెంట్ల విస్తీర్ణంలో రూ.3.80 కోట్ల ఖర్చుతో నిర్మిస్తున్న 33/11 కెవి విద్యుత్ సబ్ స్టేషన్‌కు రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి, రాష్ట్ర వ్యవసాయ మిషన్ వైస్ చైర్మన్ మర్రెడ్డి శ్రీనివాస్‌రెడ్డిలతో కలిసి సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి రవికుమార్ మాట్లాడుతూ 5 నెలల్లోనే ఈ స్టేషన్‌ను పూర్తిచేసి కల్లూరు, కొత్త కల్లూరు, పశ్చిమ నాయుడుపాలెం, కాశీపురం ప్రాంతాల రైతులకు

# వైసీపీ ప్రభుత్వ తప్పిదాలతోనే కరెంట్ కష్టాలు

రైతుల వ్యవసాయానికి ఎటువంటి ఇబ్బందులూ లేకుండా సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత.. ఇప్పటి వరకు 75 వేల వ్యవసాయ కనెక్షన్లు ఇచ్చామని మంత్రి గొట్టిపాటి తెలిపారు. రైతులకు ఇచ్చే ఒక్కో వ్యవసాయ కనెక్షన్ కోసం ప్రభుత్వం రూ.2.60 లక్షల వ్యయం చేస్తుందని ఈ సందర్భంగా చెప్పారు.

**సూర్యఘర్ పథకాన్ని మరింతగా వినియోగించుకోవాలి....**

పీఎం సూర్యఘర్ పథకంలో భాగంగా ఇళ్లపై సోలార్ ప్యానల్స్ ను ఏర్పాటు చేసుకోవాలని మంత్రి గొట్టిపాటి రవికుమార్ ప్రజలకు సూచించారు. విద్యుత్ ఛార్జీలు తగ్గడంతో పాటు వినియోగ భారం కూడా అదుపులో ఉంటుందని తెలిపారు. ప్రతి నియోజకవర్గంలోనూ 10 వేల సూర్య ఘర్ కనెక్షన్లు ఇచ్చే విధంగా స్థానిక ఎమ్మెల్యేలతో పాటు అధికారులు కూడా బ్యాంకర్లతో మాట్లాడి ప్రక్రియ వేగవంతం చేయాలని మంత్రి కోరారు. అదే విధంగా పీఎం కుసుమ్ పథకాన్ని వినియోగించుకోవాలన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను కూడా వైసీపీ ప్రభుత్వం వినియోగించుకోకుండా వెనక్కి పంపిందని ఈ సందర్భంగా మంత్రి విమర్శించారు. ఒక్కసారి అవకాశం ఇస్తే... తొమ్మిది సార్లు కరెంట్ ఛార్జీలను పెంచి, ప్రజల నెత్తిన భారం వేశారని మండి పడ్డారు. అన్ని వ్యవస్థల్నీ సర్వనాశనం చేసిన వైసీపీ పెద్దలు కరెంట్ కష్టాలకు కారణమయ్యారని మంత్రి తెలిపారు. కూటమి ప్రభుత్వం కొలువుదీరిన తరువాత ఇప్పుడిప్పుడే అన్ని వ్యవస్థల్నీ గాడిలో పెడుతున్నామన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఇప్పటి వరకు ఒక్కసారి కూడా విద్యుత్ ఛార్జీలు పెంచలేదన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాలకు అనుగుణంగా... కూటమి ప్రభుత్వం ఉన్నంతకాలం విద్యుత్ ఛార్జీలు పెంచే ఉద్దేశం లేదని మంత్రి గొట్టిపాటి స్పష్టం చేశారు.

**అధిక లోడ్‌తో ఇబ్బందులు లేకుండా.....**

రాష్ట్రంలోని ప్రజలందరికీ 24 గంటలు నిరంతరం నాణ్యమైన విద్యుత్ సరఫరా చేసేందుకు అన్ని చర్యలూ చేపడుతున్నామని మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు. ప్రకాశం జిల్లా, దర్శిలో 3311 కేవీ విద్యుత్ సబ్ స్టేషన్ కు సోమవారం నాడు భూమి పూజ చేశారు. అనంతరం దర్శిలో జరిగిన సుపరిపాలన-తొలి అడుగు, ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమంలో మంత్రి గొట్టిపాటి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఇంటింటికీ వెళ్లి ప్రచారం నిర్వహించిన మంత్రి, సంక్షేమ పథకాల అమలు తీరును లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం, గత సంవత్సరకాలంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోనూ అధిక లోడ్ వల్ల వచ్చే లో ఓల్టేజ్ సమస్యలను పరిష్కరించేందుకు ఎక్కడికక్కడ సబ్ స్టేషన్ల నిర్మాణం చేపట్టినట్లు వివరించారు. ఐదు సంవత్సరాల్లో అన్ని వ్యవస్థల్నీ నిర్వీర్యం చేసిన వైసీపీ నేతలు రాష్ట్ర ప్రజలందరినీ ఇబ్బందుల పాలు చేశారన్నారు.

# ఎమ్మెల్యే కందులకు నాయకులకు మధ్య అంతరం పెంచుతున్న కమిషనర్

ఈ విషయాన్ని కమిషనర్ తనకు అనుకూలంగా మార్చుకుని ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డికి మీ పార్టి బూత్ ఇన్‌ఛార్జి కావాలని మహిళలచే ధర్నా చేయించాడని, కావాలనే మీడియాలో 20 రోజులుగా నీటి సరఫరా లేదని చెప్పించాడని చాడీలు చెప్పాడు. దీంతో ఆదివారం ఈగలపాడు వచ్చిన ఎమ్మెల్యే రామ్‌నగర్ బూత్ ఇన్‌ఛార్జి ముని శ్రీనివాసులును పిలిచి నిలదీశారు. దీంతో ముని శ్రీనివాసులు మాట్లాడుతూ అన్నా ఆరు సార్లు తాను కమిషనర్‌ను కలిశానని, ఏ సమాధానం చెప్పకపోవడంతో మహిళలు తనను నానా మాటలు అన్నారన్నారు. గత్యంతరం లేక మహిళలు రోడ్డెక్కారని విషయం చెప్పడంతో ఎమ్మెల్యే అవాక్కయ్యారు. అదేంటి కమిషనర్ మరోలా చెప్పాడని చెప్పడంతో ఎమ్మెల్యేకు స్థానిక నేతలకు అంతరం పెంచడమే లక్ష్యంగా కమిషనర్ పని చేస్తున్నాడని పలువురు అధికార పార్టీ నేతలు చెప్పడం గమనార్హం. దీంతో కమిషనర్ ముని శ్రీనివాసులు పై కక్ష కట్టి మరీ అధికార పార్టీ బూత్ ఇన్‌ఛార్జి ఇంటికి ఉన్న సాగర్ అక్రమ కుళాయి కనెక్షన్‌ను సోమవారం తొలగించారు. ఈ విషయంపై ముని శ్రీనివాసులు మాట్లాడుతూ తన ఇంటికి ఉన్న అక్రమ సాగర్ కుళాయి కనెక్షన్ తొలగించినందుకు తనకేమీ బాధ లేదని, మరి అదే వీధిలో ఉన్న ఇతరుల అక్రమ కనెక్షన్‌లను ఎందుకు తొలగించలేదని ప్రశ్నించారు. పైగా ఆ ప్రాంతంలో నెల రోజులుగా కాలువలు కూడా శుభ్రం చేయలేని పరిస్థితిలో నగర పంచాయతీ అధికారులున్నారని తెలిపారు. తనను ఎదిరించిన వారు అధికార పార్టీకి చెందిన వారెవరైనా సరే వదిలేది లేదన్న విధంగా కమిషనర్ తీరు ఉండడం పై అధికార పార్టీ నేతల్లో ఒకింత అసహనం వ్యక్తమవుతోంది. కమిషనర్ తీరుతో ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి కి మరింత చెడ్డ పేరు రావడం ఖాయంగా కనిపిస్తోంది. ఇదే విధంగా కొనసాగితే ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి పై ప్రజలు పెట్టుకున్న నమ్మకం వమ్ము కావడం తథ్యం. మరి ఈ వ్యవహారాన్ని ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ఏ విధంగా చూస్తారో వేచి చూడాలి మరి. ఈ రోజు బూత్ ఇన్‌ఛార్జి ముని శ్రీనివాసులు, రాబోయే రోజుల్లో మరి కొంత మంది నేతలు కూడా ఈ వరుసలోకి రావడం ఖాయం....కమిషనర్ వ్యవహార శైలిలో మార్పు రాకుంటే ఎమ్మెల్యే పై ప్రజల్లో మరింత వ్యతిరేకత రావడం తథ్యం....!!

# ఢిల్లీలో మెరిసిన కుప్పడం సిల్క్

ఈ ప్రతిష్టాత్మక అవార్డును అందుకున్నారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర జౌళి, వస్త్ర పరిశ్రమ శాఖ మంత్రి సవిత హాజరయ్యారు. చీరాలలో నేయబడే కుప్పడం సిల్క్ చీరలు వాటి ప్రత్యేకమైన నూలుపనితనం, ఆకట్టుకునే రంగుల శైలి, నూతన డిజైన్లతో విస్తృత ఆదరణ పొందుతున్నాయి. ఈ చీరలకు జాతీయ స్థాయిలో గుర్తింపు లభించడం పట్ల చీరాల ప్రాంతంలోని చేనేత కళాకారులు, నేత కార్మికులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి మాట్లాడుతూ చీరాల చీరలకు లభించిన ఈ జాతీయ గుర్తింపు జిల్లాకు గర్వకారణమన్నారు. స్థానిక చేనేత పరిశ్రమ అభివృద్ధికి, కళాకారులకు ఇది మరింత ప్రోత్సాహాన్ని ఇస్తుందని తెలిపారు. జిల్లా అధికార యంత్రాంగం, స్థానిక చేనేత కళాకారుల సమిష్టి కృషితోనే చీరాల చీరలకు ఈ బ్రాండ్ విలువ ఏర్పడిందని ప్రజలు అభిప్రాయపడుతున్నారు. ఓడిఓపి పథకం ద్వారా స్థానిక సంపదకు జాతీయ ప్రమాణం లభించిందని, ఇది తమ ఉత్పత్తులకు మరింత మార్కెట్‌ను తెరిచే అవకాశం కల్పిస్తుందని హస్తకళాకారులు విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు. చీరాల చీరల వైభవం, నాణ్యతకు ఈ అవార్డు ఒక నిదర్శనమని, దీని ద్వారా చీరాల నేత కళ ప్రపంచానికి మరింత చేరువవుతుందని ఆశాభావం వ్యక్తమవుతోంది.

# ప్రజల అవసరాలకు తగినట్లుగా నాణ్యమైన విద్యుత్ సరఫరా





(షణ్ముఖ వెలుగు, కనిగిరి, జులై 14)

ప్రజల అవసరాలకు తగినట్లుగా నాణ్యమైన విద్యుత్ సరఫరా చేసేలా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటున్నట్లు రాష్ట్ర విద్యుత్ శాఖ మాత్యులు గొట్టిపాటి రవికుమార్ చెప్పారు. కనిగిరిలో 70 సెంట్ల విస్తీర్ణంలో రూ.3.80 కోట్ల వ్యయంతో 33/11 కెవి విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణానికి సోమవారం రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి, స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డితో కలిసి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి రవికుమార్ మాట్లాడుతూ నాలుగైదు నెలల్లోనే ఈ స్టేషన్ నిర్మాణాన్ని పూర్తి చేస్తామని చెప్పారు. దీనివలన కనిగిరి పట్టణంతో పాటు పునుగోడు పారిశ్రామిక ప్రాంతంలో లోవోల్టేజి సమస్య పరిష్కారం అవుతుందన్నారు. ఉమ్మడి ప్రకాశం జిల్లాలో ఇప్పటివరకూ 12 సబ్ స్టేషన్లను మంజూరు చేసినట్లు ఆయన తెలిపారు. ప్రజలపై ఎలాంటి అదనపు భారం మోపకుండా వారి అవసరాలకు తగినట్లుగా నాణ్యమైన విద్యుత్తును సరఫరా చేసేలా ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. విద్యుత్ లోడ్ ఆధారంగా సబ్ స్టేషన్లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత రాష్ట్రంలో 70 వేలకు పైగా వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు ఇచ్చామన్నారు. సౌర విద్యుత్ వినియోగాన్ని ప్రోత్సహించేలా పి.ఎం.సూర్యాఘర్ పథకంలో భాగంగా ప్రతి నియోజకవర్గంలో పదివేల సోలార్ విద్యుత్ కనెక్షన్లు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించామన్నారు.

ఈ ప్రక్రియ కూడా వేగంగా జరుగుతున్నట్లు తెలిపారు. కరెంటు సరఫరాలో నష్టాలను తగ్గించేందుకు సబ్ స్టేషన్ల సమీపంలో పిఎం కుసుమ్ పథకంలో భాగంగా కూడా సౌర విద్యుత్ ఉత్పత్తికి ప్రాధాన్యమిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏపీ సిపిడిసిఎల్ ఎస్ఈ కట్టా వెంకటేశ్వర్లు, ఆర్డిఓ కేశవర్ధన్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫూర్, జడ్పిటిసి కస్తూరిరెడ్డి, ఎంపీపీ దంతులూరి ప్రకాశం, స్థానిక అధికారులు, ప్రజా పతినిధులు పాల్గొన్నారు.



# రైతులకు పగటిపూట నిరంతరాయంగా 9 గంటల పాటు విద్యుత్



విద్యుత్ కనెక్షన్లు ఇచ్చామన్నారు. సౌర విద్యుత్ వినియోగాన్ని ప్రోత్సహించేలా పి.ఎం.సూర్యఘర్ పథకంలో భాగంగా ఇళ్ల పైన సౌర ఫలకలు ఏర్పాటు చేసుకునేలా ప్రజలకు అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా పి.ఎం.కుసుమ్ పథకంలో భాగంగా సబ్ స్టేషన్ లకు సమీపంలోనే సౌర విద్యుత్తును ఉత్పత్తి చేసి, ఈ స్టేషన్లకు అనుసంధానం చేసి, సరఫరాలో నష్టాలను నివారించి రైతులకు నాణ్యమైన విద్యుత్ అందించేలా చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన వివరించారు. దీనికి ముందుగా రూ.2.30 కోట్ల వ్యయంతో నిర్మించే కురిచేడు-దేకనకొండ, మర్లపాలెం రోడ్డుకు కూడా వీరు శంకుస్థాపన చేశారు. ఆయా కార్యక్రమాలలో దర్శి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి గొట్టిపాటి లక్ష్మి, ఆర్డీవో కేశవర్ధన్‌రెడ్డి, ఏపీసి పిడిసిఎల్ ఎస్ఈ కట్టా వెంకటేశ్వర్లు, ఇతర అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.





# మధ్యవర్తిత్వం ద్వారా సమస్యలు పరిష్కారం




(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 14)

న్యాయస్థానాల్లో పెండింగ్లో ఉన్న వ్యాజ్యాల పరిష్కారం నిమిత్తం జాతీయ న్యాయ సేవాధికార సంస్థ వారి ఆదేశాల నిమిత్తం ప్రకాశం జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్న మీడియేషన్ ఫర్ నేషన్ కార్యక్రమాలలో భాగంగా సోమవారం ఒంగోలు జిల్లా న్యాయస్థానంలోని బార్ అసోసియేషన్ హాల్ నందు నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి షేక్ ఇబ్రహీం షరీఫ్ మాట్లాడారు. మధ్యవర్తిత్వం ద్వారా సమస్యలు పరిష్కరించుకోవడం వలన ఇరువర్గాలు గెలిచినట్టే భావించబడతాయని ఈ అవకాశాన్ని ఉపయోగించుకొని కక్షిదారులు ఇరువురు తమ సమస్యలను పరిష్కరించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మధ్యవర్తిత్వం మీద శిక్షణ పొందిన న్యాయవాదులు చిట్టెం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తమకు ఇచ్చిన శిక్షణ ఎంతో ఉపయోగపడుతుందని కక్షిదారుల మధ్య మధ్యవర్తిత్వం చేసి వ్యాజ్యాల పరిష్కారానికి ఎంతో సహకరిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో శిక్షణ పొందిన మీడియేటర్స్ నల్లూరి సత్య శ్రీనివాసులు, పి సంజీవరెడ్డి, నాయుడు ఈశ్వరరావు, అయినా బత్తిని సుబ్బారావు మాట్లాడుతూ ఈ కార్యక్రమం వలన కక్షిదారులకు సమయము, డబ్బు ఆదా అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ బొడ్డు భాస్కరరావు, ఇతర న్యాయవాదులు పాల్గొన్నారు.



# తెలంగాణ స్పీకర్ గడ్డం ప్రసాద్‌రావును మర్యాదపూర్వకం గా కలిసిన ప్రవీణ్ కుమార్‌రెడ్డి

(షణ్ముఖ వెలుగు, హైదరాబాద్, జులై 14)

తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌రావును నెల్లూరు జిల్లా జనసేన అధ్యక్షుడు, సినీ ప్రొడ్యూసర్ చిట్టమూరు ప్రవీణ్ కుమార్‌రెడ్డి, అక్కినేని వెంకట్ తన కార్యాలయం నందు సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సినీ ఇండస్ట్రీకి ప్రభుత్వం సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సినీ ఇండస్ట్రీకి చెందిన ప్రముఖులు పాల్గొన్నారు.

# కరేడు రైతులకు మద్దతుగా వామ పక్షాలు, రైతుకూలీ సంఘాల నిరసన కార్యక్రమం




(షణ్ముఖ వెలుగు, కందుకూరు, జులై 14)

ఉలవపాడు మండల పరిధిలోని కరేడు గ్రామ భూ సమస్యలపై ప్రజలకు రైతులకు అండగా ఉన్న సిపిఐ సిపిఎం సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీలు నాయకులు అనుబంద రైతు కూలీ సంఘాల నాయకులు కార్యకర్తలు రైతులకు అండగా సోమవారం కందుకూరు సబ్ కలెక్టర్ కార్యాలయం సమీపంలో శాంతియుతంగా నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. కార్యక్రమానికి హాజరైన సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ రాష్ట్ర నాయకులు చిట్టి పా టి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సంవత్సరానికి రెండు మూడు పంటలు సాగు అయ్యే పచ్చని పంట పొలాలను ఇండో సోల్ కంపెనీకి రైతులు గ్రామ ప్రజల అభిప్రాయాలకు విరుద్ధంగా ప్రభుత్వం సేకరించటానికి చేస్తున్న ప్రయత్నాలు రాజ్యాంగ విరుద్ధమని అన్నారు 19 రకాల పంటలు సాగు చేస్తూ జీవనం సాగిస్తున్న ప్రజలు వ్యవసాయ సాగును నమ్ముకొని భూములు లేని పేదలు పనులకు వెళ్తూ జీవనం సాగిస్తున్నారని అన్నారు అలాంటి నేపథ్యంలో భూముల శేఖర్ అన్నకు ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలు మంచివి కావని అన్నారు ఎనిమిది వేల 348 ఎకరాల స్వచ్ఛమైన పంట భూములు తీసుకునేందుకు ఏ ఒక్క రైతు కరేడు పంచాయతీలోని ప్రజలందరూ పార్టీలకతీతంగా వ్యతిరేకిస్తున్నారని ఇప్పటికైనా ప్రభుత్వం గుర్తించి తమ ప్రయత్నాలను విరమించాలని అన్నారు సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పోకూరి మాలకొండయ్య మాట్లాడుతూ కందుకూరు నియోజకవర్గం లోని పెద్ద పంచాయతీ అయినా కరేడులో జనాభా 15 వేలకు పైగా ఉన్నారని మత్స్యకారులు అధిక శాతం ఉన్నారని కంపెనీ ఏర్పాటుతో వ్యర్థాలు సముద్రంలో కలిసి మత్స్య సంపద కనుమరుగయ్యే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు వ్యవసాయమే ఆధారంగా జీవనం సాగిస్తున్న కరేడు ప్రజలు భూములు కోల్పోయి ఏమి చేయాలని పంటల సాగుపై ఆధారపడిన కూలీల జీవనం ఏమిటని ప్రశ్నించారు ఈనెల 4న కరేడు గ్రామంలో జరిగిన అభిప్రాయ సేకరణ గ్రామసభలో 90 శాతం పైగా ప్రజలు ముక్తకంఠంతో భూములు ఇవ్వమని తేల్చి చెప్పిన ముందుకు సాగటం అనేక అనుమానాలను కలిగిస్తుందని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఇండోస్లో కంపెనీకి భూములు అప్పగించేందుకు చేస్తున్న ప్రయత్నాలు విరమించాలని కరేడు రైతులకు రోజురోజుకు ప్రజల నుండి సంపూర్ణ మద్దతు లభించటం గుర్తించి భూముల సేకరణ నిలుపుదల చేయాలని అన్నారు కార్యక్రమంలో కార్యక్రమంలో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి బి సురేష్ బాబు సిపిఎం పట్టణ కార్యదర్శి గౌస్ బాషా సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకులు నాంచార్లు ఆర్ మోహన్ రావు వామపక్షాల నాయకులు ఆనందమోహన్ హుస్సేన్, బాల బ్రహ్మచారి, రైతులు రైతు సంఘాల నాయకులు, రైతు కూలీ సంఘం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.






## కరేడు భూసేకరణపై అపోహలు వద్దు

### అసత్య ప్రచారాలను నమ్మవద్దు
### మీ అందరికీ అండగా నేనుంటా
### ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు



(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, జులై 14)

ఇండోసోల్ కంపెనీకి సంబంధించి కరేడు ప్రాంత భూముల సేకరణలో ఏ ఒక్క రైతుకు కూడా అన్యాయం జరగకుండా చూసే బాధ్యత తనదని కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు స్పష్టమైన హామీ ఇచ్చారు. సోమవారం మండలంలో నిర్వహించిన సుపరిపాలనలో తొలి ఏడాది కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరేడు భూసేకరణ పై అపోహలు వద్దని, అసత్య ప్రచారాలను నమ్మవద్దన్నారు. మీ అందరికి అండగా నేనుంటా అని ఆయన భరోసా కల్పించారు.

## సెప్టెంబర్ వరకు జిల్లా అధ్యక్షుడిగా కోట హనుమంతరావు

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 14)



సెప్టంబర్ నెల వరకు కోట హనుమంతరావు జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడిగా కొనసాగుతారని ఆర్యవైశ్య మహా సభ ఆర్గనైజింగ్ సెక్రటరి పల్లపోతు వెంకటేశ్వర్లు తెలిపారు. సోమవారం ఆర్యవైశ్య భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రకాశం జిల్లా, ఆర్యవైశ్య సంఘం అధ్యక్ష పదవి గురించి గతంలో ఒప్పందం ప్రకారం నేను ఎన్నికల అధికారిగా ఉండి పెద్ద మనుష్యుల సమక్షంలో ఇద్దరు అధ్యక్షులు పోటీలో ఉండగా మొదటి సంవత్సరము (తేది:14-06-2024 నుండి 13-06-2025 వరకు) కోట హనుమంతరావు, తేది: 14-06-2025 నుండి రెండవ వారు బొగ్గవరపు సుబ్బారావుకి ప్రకటించారు. కానీ వైశ్యభవన్ నందు కొన్ని పనులు మధ్యలో ఉన్నందు వలన మొదటి అధ్యక్షుడు కోట హనుమంతరావు కొంత కాలం అధ్యక్షునిగా కొనసాగాలని కోరగా సంఘ పెద్దలు టి జి వెంకటేష్, రాష్ట్ర అధ్యక్షుడు చిన్ని రామ సత్యన్నారయణలతో చర్చించి వారు ఇరువురు ఆగష్టు చివరకు కోట హనుమంతరావు ఉండేటట్లు సెప్టెంబరు నుండి బొగ్గవరపు సుబ్బారావు అధ్యక్షులుగా ఉండునట్లు, అలాగే ఆగష్టు చివరి వరకు కోట హనుమంతరావు కార్యక్రమాలకు ఆటంకం కలుగకుండా చేయాలని పెద్దలు చెప్పిన పిమ్మట సోమవారం కార్యక్రమం నిర్వహించి బొగ్గవరపు సుబ్బారావును సెప్టెంబరు నుండి వారి బాధ్యతలు స్వీకరించాల్సిందిగా సభలో తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా మాజీ అధ్యక్షుడు శిద్దా పాండు రంగారావు, , గునుపూడి భాస్కరరావు, జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శులు మాగులూరి నాగేశ్వరరావు, కూరపాటి సత్యన్నారాయణ, జలదంకి వెంకట కృష్ణారావు, మహాసభ కార్యవర్గ సభ్యులు గ్రంధే వెంకట రామభద్రయ్య, వాసవి సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షులు మోదుకూరి శ్రీనివాసరావు , మాజీ కోశాధికారి చినిగేపల్లి సురేష్ , జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి మువ్వల శ్రీనివాసరావు , దేవతు మహానంది, జమిలి నాగేశ్వరరావు , మల్లి , అచ్యుత సత్యం, తదితరులు పాల్గొన్నారు.



## మణికేశ్వరం సహకార సంఘం త్రీమెన్ కమిటీ ఛైర్మన్‌గా నర్రా బ్రహ్మానందం

(షణ్ముఖ వెలుగు, అద్దంకి, జులై 14)

ఇటీవల మణికేశ్వరం సహకార సంఘం త్రీమెన్ కమిటీ ఛైర్మన్‌గా నియమితులైన కొంగపాడు వాసి నర్రా బ్రహ్మానందం, సభ్యులుగా షేక్ మస్తాన్ వలి (మణికేశ్వరం), వెలనాటి వీరరాఘవయ్య (వేలమూరిపాడు)లను మణికేశ్వరం గ్రామ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో దుశ్శాలువా, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఐటిడిపి నియోజకవర్గ అధ్యక్షుడు షేక్ కరిముల్లా, మోషే, మాధ్యూస్, రవి, ప్రసాద్, రహీం, రవీంద్ర, తిమోతి, ముస్తఫా, తదితరులు పాల్గొన్నారు.



## బీఎస్ఎన్ఎల్ డైరెక్ట్ సెల్లింగ్ ఏజెంట్‌కు దరఖాస్తుల ఆహ్వానం

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 14)

ప్రభుత్వ రంగ సంస్థ అయిన బీఎస్ఎన్ఎల్ వారు ఉమ్మడి ప్రకాశం జిల్లాలోని పొదిలి, కంభం, పెద్దారవీడు, పెద్ద దోర్నాల, రాచెర్ల, అర్ధవీడు, పామూరు, సీఎస్ పురం, వీవీపాలెం, లింగసముద్రం, కరేడు, ఉలవపాడు, త్రిపురాంతకం, అమ్మనబ్రోలు, నాగులుప్పలపాడు, మార్టూరు, బల్లికురవ, సంతమాగులూరు, తాళ్లూరు, గంగవరం, సంతనూతలపాడు, హనుమంతునిపాడు, వెలిగండ్ల, పిసి పల్లి వంటి గ్రామీణ, పట్టణ ప్రాంతములలో బిఎస్ఎన్ఎల్ సిమ్ కార్డులు, రీఛార్జ్ వ్యాపారం చేయుటకు డైరెక్ట్ సెల్లింగ్ ఏజెంట్ డీఎస్ఏల ఎంపికకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నారు. ఈ ఔత్సాహిక డీఎస్ఏలకు మంచి ప్రోత్సాహకాలు, కమిషన్ లభిస్తుందన్నారు. ఆధార్ కార్డు, పాన్ కార్డు, పదో తరగతి సర్టిఫికెట్‌తో చేరవచ్చునా కావున ఆసక్తిగల చిరు వ్యాపారులు, నిరుద్యోగులు, ఇతరులు ఈ యొక్క మంచి అవకాశాన్ని సద్వినియోగపరచుకోవాలన్నారు. మరిన్ని వివరాలకు 08592-234700, 9441996699 లేదా 9490188869 నంబర్‌లను, అడ్రస్ నందు కాని సంప్రదించాలన్నారు.

## పాఠశాల ప్రధానోపాధ్యాయుల లీడర్షిప్ ట్రైనింగ్




(షణ్ముఖ వెలుగు, పొదిలి, జులై 14)

ఈ నెల 14 నుంచి 17 తేదీ వరకు జరుగు జిల్లా స్థాయి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుల లీడర్షిప్ ట్రైనింగ్ సోమవారం పొదిలి నందు జోసెఫ్ శ్రీహర్ష , ఇంద్రజ మేరీ ఎడ్యుకేషనల్ సొసైటీ కళాశాల నందు ప్రారంభమైనది. ఈ శిక్షణ కొరకు మొత్తం 289 మంది ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులు, 9 మంది మాస్టర్ ఫెసిలిటేటర్స్ హాజరయ్యారు. దీనికి కోర్స్ డైరెక్టర్ గా మరిపూడి ఎంఈఓ రంగయ్య వ్యవహరించడం జరిగింది. ఈరోజు ఈ కార్యక్రమం ప్రారంభోత్సవానికి మార్కాపురం డిప్యూటీ డిఇఓ యం. శ్రీనివాసులు విచ్చేసారు. ఈ శిక్షణ యొక్క ముఖ్య ఉద్దేశ్యము, శిక్షకులకు పలు సూచనలు అందించారు. ప్రతి ఒక్కరూ ఈ నాలుగు రోజులు తప్పనిసరిగా హాజరై మంచి శిక్షణ పొంది ఈ అనుభవాలను పాఠశాలలో తప్పకుండా అమలపరచాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి డి నాగరాజు, ప్లానింగ్ కోఆర్డినేటర్ యం జాలరత్నం, మర్రిపూడి ఎంఈఓ యు శ్రీనివాసులు పాల్గొన్నారు.

## సత్వరమే బాధితులకు న్యాయం అందించటమే లక్ష్యం

### ప్రజా సమస్యల పరిష్కార కార్యక్రమం నిర్వహించిన ప్రకాశం జిల్లా పోలీసులు
### పోలీస్ గ్రీవెన్స్‌కు 94 ఫిర్యాదులు






(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 14)

ప్రజల నుంచి వచ్చే వివిధ రకాల సమస్యల యొక్క ఫిర్యాదులను పరిష్కారించుటయే లక్ష్యంగా ప్రకాశం జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ ఆధ్వర్యంలో పోలీస్ అధికారులు సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో "ప్రజా ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా జిల్లాలోని పలు ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులతో పోలీస్ అధికారులు ముఖాముఖీగా మాట్లాడి వారి ఫిర్యాదుల గురించి వివరంగా అడిగి తెలుసుకుని ఫిర్యాదులన్నింటిపై చట్ట ప్రకారం విచారణ జరిపి, సత్వరం పరిష్కరిస్తామని భరోసా కల్పించారు. అందిన ఫిర్యాదుల గురించి సంబందిత పోలీస్ స్టేషన్ అధికారులతో మాట్లాడి త్వరితగతిన చట్ట ప్రకారం విచారణ జరిపి భాదితులకు న్యాయం అందించేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎక్కువగా భూ వివాదాలు, జాబ్ ఫ్రాడ్, కుంటుంబ సమస్యలు, చీటింగ్ మరియు ఇతర సమస్యల గురించి ప్రజా ఫిర్యాదులు వచ్చాయి. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) నాగేశ్వర రావు, మహిళ పోలీస్ స్టేషన్ డిఎస్పీ రమణ కుమార్, ఎస్సీ, ఎస్టీ సెల్ ఇన్స్పెక్టర్ దుర్గ ప్రసాద్, డిటిసి ఇన్స్పెక్టర్ షమీముల్లా, ప్రజా సమస్యల పరిష్కార వేదిక ఎస్సై జనార్దన్ రావు, సిబ్బంది పాల్గొన్నారు.

# టెంకాయచెట్లపాలెం గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు







(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, జులై 14)

మండలంలోని కరేడు పంచాయతీలోని టెంకాయచెట్లపాలెం గ్రామంలో సోమవారం సాయంత్రం సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో ప్రతి ఇంటికి తిరుగుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తొలి సంవత్సరంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజలకు వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. గ్రామస్తులు తమకు ఏవైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తారని ప్రజలకు ఎమ్మెల్యే తెలిపారు. ఈ సందర్భంగా గ్రామస్తులు భూ సేకరణ గురించి ప్రస్తావించగా ఏ ఒక్క రైతుకు అన్యాయం జరగదని, అవసరమైతే రాష్ట్ర ప్రభుత్వంతో అనేక సార్లు చర్చించి న్యాయం చేసేందుకు కృషి చేస్తానని భరోసా కల్పించారు. భూ సేకరణలో భాగంగా పల్లెపాలెం టెంకాయచెట్లపాలెం, బట్టిసోమయ్యయపాలెం, కొత్తపల్లిపాలెం రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూస్తానని స్పష్టమైన హామీ ఇచ్చారు. అభివృద్ధిని ప్రతి ఒక్కరూ స్వాగతించాల్సిందేనని అదే సందర్భంలో ప్రభుత్వానికి మనమందరం సహకరించాలన్నారు. ఒక రైతు బిడ్డగా రైతుల కష్టాలు బాధలు తనకు తెలుసు అన్నారు. భూ సేకరణ విషయంలో ఎవరి మాటలు నమ్మవద్దని అసత్య ప్రచారాలపై అప్రమత్తంగా ఉండాలని రైతులకు సూచించారు. ఏది ఏమైనా రైతుల ప్రయోజనాలే తనకు ముఖ్యమని స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తొలి సంవత్సరంలోని పెన్షన్ల పెంపుదల, ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు ఇంట్లో ఎంతమంది పిల్లలు చదువుకుంటే అంత మందికి తల్లికి వందనం పథకం, నిరుద్యోగులు కొరకు డీఎస్సీ, రైతుల పెట్టుబడి సహాయం కింద త్వరలో అన్నదాత సుఖీభవ పథకం ద్వారా నిధులు, ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తుందని ఎమ్మెల్యే తెలియజేశారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అంతంతమాత్రంగా ఉన్నప్పటికీ ఇచ్చిన ప్రతి ఒక్క హామీని నెరవేర్చటానికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నారని తెలిపారు. రాష్ట్రాన్ని పారిశ్రామికంగా అభివృద్ధి చెందించేందుకు ప్రపంచంలోని మేటి కంపెనీలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి తీసుకురావడానికి యువ నాయకులు, మంత్రి నారా లోకేష్ కృషి ప్రశంసనీయమని ఎమ్మెల్యే తెలిపారు. కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమానికి గ్రామస్తులు తమ సంపూర్ణ మద్దతును తెలియజేశారు. అలాగే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సారథ్యంలో రాష్ట్రం, ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో కందుకూరు నియోజకవర్గం అభివృద్ధిలో దూసుకుపోవటం ఖాయమని విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండలపార్టీ అధ్యక్షులు రాచగర్ల సుబ్బారావు, గ్రామ పార్టీ అధ్యక్షుడు కోడూరు ఆదాము, వాయల అంకయ్య, పామంజి రామదాసు, వాయిల శ్రీను, ఆవుల యానాది, బాలమురళి, పామంజి పోలిశెట్టి, పోలుబోయిన శ్రీను, కన్నా ప్రసాద్, రాంబాబు, మెట్ట శ్రీనివాసులరెడ్డి, ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## విద్యార్థులు క్రమశిక్షణ అలమర్చుకోవాలి కెవివి ప్రసాద్



(షణ్ముఖ వెలుగు, మద్దిపాడు, జులై 14)

విద్యార్థులు క్రమశిక్షణ అలవర్చుకోని చదువు కొనసాగించాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.వి.వి ప్రసాద్ పిలుపునిచ్చారు. మద్దిపాడు మండలం పెద్దకొత్తపల్లి పంచాయతీ పరిధిలోని నరసాయపాలెం ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు సోమవారం నోటు పుస్తకాలు, ప్యాడ్ లు, పెన్నులు, జామెంట్రీ బాక్సులను పంపిణీ చేశారు. కార్యక్రమానికి పాఠశాల చైర్మన్ నల్లబోతు హనుమంతరావు అధ్యక్షత వహించగా, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న కె. వి. ప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థులు మంచి చదువుతోపాటు క్రమశిక్షణ అలమర్చుకోవాలని సూచించారు. నేటి బాలలు రేపటి పౌరులుగా మారాలంటే ఉపాధ్యాయులు తల్లిదండ్రులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని అన్నారు. కమ్యూనిజం పత్రిక మాజీ సంపాదకులు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ నాణ్యమైన విద్యతోనే గౌరవప్రదమైన జీవితం సాధ్యమవుతుందని విద్యార్థులు దేశభక్తి పెద్దలపట్ల గౌరవభావం కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో లింగంగుంట హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు రామారావు, నర్సాయిపాలెం ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వరరావు, ఉపాధ్యాయురాలు శోభారాణి, ప్రజానాట్యమండలి గాయకులు పావులూరి అంజయ్య, అంగలకుర్తి వెంకటరావు, తదితరులు పాల్గొన్నారు.

## బాధితులకు అండగా నిలబడుతున్నాం



(షణ్ముఖ వెలుగు, బాపట్ల, జులై 14)

బాధితులకు ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆధ్వర్యంలో అండగా నిలబడతామని ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్ అధ్యక్షులు బండ్రెడ్డి గోపి అన్నారు. కర్లపాలెం మండలం సమ్మెట వారి పాలెం పంచాయతీలో సమ్మెట శ్రీనివాసరెడ్డికి చెందిన ఇల్లు స్టార్ట్ సర్క్యూట్ తో పూర్తిగా కాలిపోయి బాధితులు రోడ్డుపై ఉండడంతో ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో రూ.5000 ఆర్థిక సహాయాన్ని సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా బండ్రెడ్డి గోపి మాట్లాడుతూ పాము అందించే సహాయం చిన్నదైనా కష్టకాలంలో ఉన్న బాధ్యత కుటుంబానికి కొంత ఊరట నిస్తుందని తమ సభ్యుల సహాయ సహకారాలతో ఇలాంటి కార్యక్రమాలు చేస్తున్నామన్నారు. బాధితులకు నష్టం జరిగిన వెంటనే తమ సభ్యుడు మద్దిబోయిన గోపి ఆర్గనైజేషన్ సభ్యుల దృష్టికి తీసుకువచ్చారని వెంటనే సహాయం చేశామన్నారు. కష్టాల్లో ఉన్న వారికి సహాయం అందించడం ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ఉన్న బాధితులకు పలువురు దాతలు ముందుకు వచ్చి సహాయం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు వేజెండ్ల శ్రీనివాసరావు, కోశాధికారి జోగి సువర్ణ రాజు, మద్దిబోయిన గోపి, నందిపాటి శ్రీరాం సునీల్, బండ్రెడ్డి అంకమ్మరావు, యాసం రాజా రమేష్, విన్నకోట శ్రీనివాసరావు, తన్నీరు గోపి, తదితరులు పాల్గొన్నారు.

## పొదిలిలో బీజేపీ ఇంటింటికి కరపత్రాలు పంపిణీ



(షణ్ముఖ వెలుగు, పొదిలి, జులై 14)

మోడీ వికసిత భారతదేశపు అమృతకాలం సేవా సుపరిపాలన పేదల సంక్షేమానికి 11 సంవత్సరములు నిండాయని బిజెపి సీనియర్ నాయకులు మాగులూరి రామయ్య అన్నారు ఈ సందర్భంగా పొదిలి 236 బూతులో ఇంటింటికి కరపత్రాలు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు, మాగులూరి రామయ్య మాట్లాడుతూ ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం ద్వారా దేశంలో నాలుగు కోట్ల రూపాయల పైగా ఇల్లు నిర్మించారని రాష్ట్రంలో 23 లక్షల ఇల్లులు మంజూరు చేయబడ్డాయని తెలిపారు అనేక పథకాలు కూటమి ప్రభుత్వం ద్వారా పేద ప్రజల మేలు జరుగుతుందని చెప్పారు కార్యక్రమంలో బిజెపి మండల కార్యదర్శి ఖాదర్బాషా తదితరులు పాల్గొన్నారు.

## దేవరాజుగట్టులో పాల్గొన్న టీడీపీ ఇన్‌చార్జి గూడూరి ఎరిక్షన్ బాబు

(షణ్ముఖ వెలుగు, పెద్దారవీడు, జులై 14)



యర్రగొండపాలెం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి గూడూరి ఎరిక్షన్ బాబు సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం లో పెద్దారవీడు మండలం దేవరాజు గట్టు గ్రామం లో పార్టీ శ్రేణులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి పాంప్లెట్లు పంచి బూత్ ఇన్‌ఛార్జిలతో మై టిడిపి యాప్‌లో ఆ కుటుంబాల వివరాలు నమోదు చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం రాష్ట్రాన్ని ఆర్థికంగా దివాలా తీయించిందని అయినా కూడా గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు తొలి ఏడాదిలోని తమ హామీలకు కట్టుబడి కుటుంబంలో ఎంతమంది విద్యార్థులు ఉన్న అంతమంది విద్యార్థులకు తల్లికి వందనం పథకాన్ని అమలు చేశారని ప్రతి విద్యార్థి తల్లులు ఎకౌంట్లో ఒక్కో విద్యార్థికి పదవులు వేల రూపాయలు జమ చేశారని అన్నారు. ఎన్టీఆర్ భరోసా పెన్షన్లతో వృద్ధులు వితంతువులకు నెలకు రూ.4,000 రూపాయలు, దివ్యాంగులకు రూ.6,000 రూపాయలు, కిడ్నీ కాలేయం తలసేమియా వ్యాధిగ్రస్తులకు నెలకు రూ.10 వేలు, పూర్తి వైకల్యం ఉన్నవారికి రూ.15 వేలుగా మొత్తంగా రాష్ట్రంలో 65 లక్షల మంది లబ్ధిదారులకు పెన్షన్లు ఇస్తున్నారని అన్నారు. తమ ఎలక్షన్ల హామీ అయినటువంటి అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి సంవత్సరానికి మూడు గ్యాస్ సిలిండర్ లు ఇస్తున్నారని అన్నారు. ఆగస్టు 15 నుండి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం సదుపాయం కల్పించబోతున్నారని అన్నారు. రైతు సంక్షేమం కొరకు కేంద్రంతోపాటు రాష్ట్ర నిధులు జోడించి అన్నదాత సుఖీభవ పథకం త్వరలోనే ప్రారంభం అవుతుందని అన్నారు. అన్నా క్యాంటీన్లను పునరుద్ధరించి కేవలం ఐదు రూపాయలకే న్యాయమైన భోజనం అందిస్తున్నారని అన్నారు. ఒక్క సంవత్సరంలోనే రాష్ట్రానికి పలు బహుళ జాతి కంపెనీలను తీసుకువచ్చి వేల సంఖ్యలో ఉద్యోగ కల్పన చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మెట్టు లక్ష్మీదేవి, మండల పార్టీ అధ్యక్షులు మెట్టు శ్రీనివాసరెడ్డి, ఎంపీటీసీ దండ వెంకటేశ్వరరెడ్డి, జిల్లా ఐటీడీపీ అధ్యక్షులు నక్క శ్రీను, గొట్టం శ్రీనివాస్‌రెడ్డి, తోకల ఎల్లయ్య, తిరుమలరెడ్డి, చిన్న వెంకటరెడ్డి, మాజీ ఎంపీపీ చంద్రగుంట్ల నాగేశ్వరరావు, పాముల పోలు రాజు, ఆనికళ్ల శ్రీనివాసరెడ్డి, కోనంగి పాలంకయ్య, రాగాల ఈశ్వర్, ఆయా బూత్ ఇన్చార్జిలు, యూనిట్ ఇంచార్జిలు, క్లస్టర్ ఇంచార్జీలు పాల్గొన్నారు.



## మధ్యవర్తిత్వం పై అవగాహన అవసరం జడ్జి బి రూపశ్రీ



(షణ్ముఖ వెలుగు, కనిగిరి, జులై 14)

మధ్యవర్తిత్వం పై న్యాయవాదులు, పోలీస్‌లు, పారా లీగల్ వాలంటీర్లు, ప్రజలు అవగాహన కలిగి ఉండాలని కనిగిరి మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ బి రూపశ్రీ కోరారు. రాష్ట్ర, జిల్లా న్యాయసేవాధికార సంస్థల ఆదేశాల మేరకు దేశం కోసం మధ్యవర్తిత్వంపై ఈ నెల 10వ తేదీ నుంచి 16వ తేదీ వరకు ఒక వారం అవగాహన ప్రచారం సందర్భంగా సోమవారం కనిగిరి కోర్టు ప్రాంగణంలో మధ్యవర్తిత్వంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మధ్యవర్తిత్వం పాత్ర, వాటివల్ల కలిగే ప్రయోజనాలు, ఆవశ్యకత వంటిఅంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ సభ్యులు, పోలీస్ సిబ్బంది, పారా లీగల్ వాలంటీర్లు, వివిధ బ్యాంక్‌ల ప్రతినిధులు, న్యాయ సేవాధికార సంస్థ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## 28, 29 డివిజన్‌లలో ఎమ్మెల్యే దామచర్ల సుపరిపాలనలో తొలి అడుగు

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 14)

ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు నగరంలోని 28, 29 డివిజన్లలో ఇంటింటికి తిరిగి ప్రభుత్వ పనితీరు గురించి అడిగి తెలుసుకున్నారు. సుపరిపాలనలో తొలి అడుగులో భాగంగా డివిజన్లలోని ప్రతి ఇంటిని సందర్శించి వారికి ప్రభుత్వ పథకాలు అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే ఇంటింటికి తిరుగుతున్న సమయంలో కొంతమంది పిల్లలు కనిపించడంతో మీకు తల్లికి వందనం వచ్చిందా అని వారి తల్లిదండ్రులను అడిగి తెలుసుకున్నారు. వృద్ధులు కనిపించగా ఎన్ టి ఆర్ భరోసా పింఛన్లు అందుతున్నాయా అని ఆరా తీశారు. ఒకటి రెండు చోట్ల తమకు పింఛన్లు రావడం లేదని ఎంఎల్ఏకు చెప్పగా, ఎందుకు రావడం లేదని తెలుసుకొని, అర్హులైన పింఛన్లు మంజూరు చేయాలని దామచర్ల ఆదేశించారు. 28వ డివిజన్ పార్టీ అధ్యక్షుడు కత్తుల శివశంకరరావు అస్వస్థతతో ఉండటాన్ని తెలుసుకున్న దామచర్ల నేరుగా ఆయన ఇంటికి వెళ్ళి పరామర్శించారు. పక్షవాతంతో బాధపడుతున్న చొప్పువరపు కృష్ణారావును పరామర్శించారు. ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ రావుకు 29వ డివిజన్ ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు. పెద్ద ఎత్తున బాణా సంచాతో డివిజన్ లో స్వాగతం పలికారు. భారీ కేక్ కట్ చేయించారు. అక్కడి అబ్దుల్ కలాం విగ్రహానికి దామచర్ల పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఎమ్మెల్యే వెంట టీడీపీ నియోజకవర్గ పరిశీలకుడు వినుకొండ సుబ్రమణ్యం, నగర అధ్యక్షుడు బండారు మదన్, ప్రధాన కార్యదర్శి బొడ్డపాటి వెంకట్, నాయకులు కామేపల్లి శ్రీనివాసరావు, యక్కల తులసిరావు, వెంకటేశ్వరరెడ్డి, శిరీపురం వెంకట్రావు, తాత ప్రసాద్, చిరంజీవి, కే కుసుమకుమారి, తదితరులు ఉన్నారు.







# నిరుద్యోగులకు వెంటనే నిరుద్యోగ భృతి అమలు చేయాలి

## ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాలు భర్తీ చేయాలి

## ఏఐవైఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పి ప్రభాకర్ డిమాండ్

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 14)**

నిరుద్యోగులకు వెంటనే నిరుద్యోగ భృతి అమలు చేయాలని ఏ.ఐ.వై.ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పి ప్రభాకర్ డిమాండ్ చేశారు. ఏ.ఐ.వై.ఎఫ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమితి పిలుపు మేరకు, సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద నిరసన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఏ.ఐ.వై.ఎఫ్ రాష్ట్రఉపాధ్యక్షులు పి ప్రభాకర్ మాట్లాడుతూ ప్రభుత్వం ఎన్నికల సమయంలో 'సూపర్ సిక్స్' పథకం ద్వారా నిరుద్యోగ యువతకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రతి నిరుద్యోగ యువతికి నెలకు రూ.3,000 భృతిని వెంటనే చెల్లించాలన్నారు. రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ శాఖల్లో ఖాళీలను తక్షణమే భర్తీ చేయాలని, యువతకు ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలపై స్పష్టమైన రోడ్మ్యాప్ ప్రకటించాలన్నారు.అమరావతిని ఫ్రీజోన్ కేంద్రంగా అభివృద్ధి చేసి, 26 జిల్లాల యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలన్నారు. ప్రభుత్వం మళ్లీ యువతను మోసం చేస్తే ఊరుకునేది లేదన్నారు. హామీల అమలుపై ప్రభుత్వ స్పందన లేకపోతే, ఏ.ఐ.వై.ఎఫ్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలు చేస్తామని అన్నారు.అవసరమైతే అసెంబ్లీ ముట్టడికి కూడా ఏ.ఐ.వై.ఎఫ్ సిద్ధమే" అని హెచ్చరించారు. ఏ.ఐ.వై.ఎఫ్.జిల్లా అధ్యక్షులు ఆర్.కరుణానిధి మాట్లాడుతూ ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని, కనిగిరిలో నిమ్జ్ పరిశ్రమ ఏర్పాటు చేయాలన్నారు.దొనకొండలో పారిశ్రామి కారిడార్ ఏర్పాటుచేసి నిరుద్యోగత తగ్గించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి బి రాంబాబు, ఒంగోలు నగర నాయకులు గోపి, మత్తయ్య, శ్యాంబాబు, సురేందర్ రెడ్డి, ఊదర గుడి హనుమంతరావు, ఈసా సీతారామయ్య, తదితరులు పాల్గొన్నారు.




# అర్జీలను సత్వరం పరిష్కారించేలా చర్యలు తీసుకోవాలి

## జిల్లా ఇన్ఛార్జి కలెక్టర్ ఆర్ గోపాల క్రిష్ణ

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 14)**

ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్)లో అందిన అర్జీలను సత్వరం పరిష్కారించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా ఇన్ఛార్జి కలెక్టర్ ఆర్ గోపాలక్రిష్ణ అధికారులను ఆదేశించారు. సోమవారం ఒంగోలు కలెక్టరేట్లోని మీ కోసం సమావేశ మందిరంలో నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పిజిఆర్ఎస్) కార్యక్రమంలో జిల్లా రెవెన్యు అధికారి చిన ఓబులేసు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు వరకుమార్, శ్రీధర్రెడ్డి, జాన్సన్, పార్ధసారధిలతో కలసి పాల్గొని ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఇన్ఛార్జి కలెక్టర్ మాట్లాడుతూ అర్జీల పరిష్కారంలో ఎటువంటి జాప్యానికి తావులేకుండా నాణ్యతతో పరిష్కరించాలన్నారు. అర్జీదారుని సంతృప్తే ధ్యేయంగా అర్జీల పరిష్కారతీరు వుండాలని స్పష్టం చేశారు. జిల్లా అధికారులు వారి శాఖలకు సంబంధించిన అర్జీలను క్షుణంగా పరిశీలించి తమ సిబ్బందితో నిర్ణీత గడువులోగా త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. అర్జీలు రీ-ఓపెన్ కాకుండా పరిష్కార చర్యలు ఉండాలన్నారు. ఫిర్యాదుదారులతో ముఖా ముఖీగా మాట్లాడి ఫిర్యాదుదారుల సమస్యలను తెలుసుకుని పూర్తిస్థాయిలో పరిష్కరిస్తామని భరోసా కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖలకు చెందిన జిల్లా అధికారులు పాల్గొన్నారు.





# సబ్ కలెక్టర్ తిరుమణి శ్రీ పూజ ఆధ్వర్యంలో ఎలక్టోరల్ మేనేజ్మెంట్ శిక్షణ





**(షణ్ముఖ వెలుగు, కందుకూరు, జులై 14)**

భారత ఎన్నికల సంఘం - ఇండియా ఇంటర్నేషనల్ ఇన్నిట్యూట్ ఆఫ్ డెమోక్రసీ అండ్ ఎలక్షన్ మేనేజ్మెంట్ ఆదేశాల మేరకు బూత్ లెవెల్ ఆఫీసర్లకు ఎన్నికల జాబితా నిర్వహణ ( ఎలక్ట్రోరల్ మేనేజ్మెంట్) శిక్షణ కార్యక్రమాలు దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా నెల్లూరు జిల్లా 109-కందుకూరు అసెంబ్లీ నియోజకవర్గంలో సోమవారం మూడోవ బ్యాచ్ కందుకూరు రూరల్ సంబంధించిన 37 మంది బూత్ లెవెల్ ఆఫీసర్ లకు శిక్షణా కార్యక్రమం ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ అధికారి తిరుమాణి శ్రీ పూజ వారి ఆధ్వర్యంలో నిర్వహించడమైనది. బూత్ లెవెల్ ఆఫీసర్లకు మాస్టర్ ట్రైనర్గా బి కృష్ణవేణి బాధ్యత వహించినారు. కందుకూరు మండలం అసిస్టెంట్ ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ అధికారి వి. లావణ్య, ఎలక్షన్ సిబ్బంది హాజరయ్యారు.




# పెద్దకొత్తపల్లి గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు







**(షణ్ముఖ వెలుగు, మద్దిపాడు, జులై 14)**

సంతనూతలపాడు ఎమ్మెల్యే బి ఎన్ విజయ కుమార్ ఆదేశాల మేరకు మద్దిపాడు మండలం పెద్దకొత్తపల్లి గ్రామంలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమాన్ని మద్దిపాడు మండల తెలుగు యువత మాజీ అధ్యక్షులు పోతినేని శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి వన్ ఇయర్ సంవత్సర కాలంలో సూపర్ సిక్స్ అభివృద్ధి పథకాలు అందించినవి తెలియచేసి సంబంధించిన కరపత్రమును అందజేశారు. ఈ కార్యక్రమంలో పెద్దకొత్తపల్లి గ్రామ పంచాయతీ సర్పంచ్ కాకి శైలజ, సీనియర్ నాయకులు గట్టినేని అయ్యన్న, బుల్లెమ్మ, పోతినేని శిరీష, మద్దులూరి సుధాకర్, తదితరులు పాల్గొన్నారు

# వైసీపీ కార్యకర్తకు రూ.10వేలు ఆర్థిక సాయం అందించిన కందుకూరు పట్టణ వైఎస్ఆర్ సీపీ అధ్యక్షులు షేక్ రఫీ



**(షణ్ముఖ వెలుగు, కందుకూరు, జులై 14)**

కందుకూరు పట్టణ 27వ వార్డు కు చెందిన వైసీపీ కార్యకర్త కొచ్చర్ల మాల్యాద్రి ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న విషయం తెలిసిన వెంటనే వైసిపి పట్టణ అధ్యక్షులు షేక్ రఫీ తక్షణమే స్పందించి మాల్యాద్రి ఇంటికి వెళ్లి తనని పరామర్శించి పదివేల రూపాయల ఆర్థికసహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు శివప్రసాద్, అయ్యన్న, ఆదిలక్ష్మి, షేక్ బికారి పాల్గొన్నారు.

# విజయవాడ కనకదుర్గ అమ్మవారి సేవలో ఆకుపాటి







**(షణ్ముఖ వెలుగు, కనిగిరి, జులై 14)**

విజయవాడ కనకదుర్గమ్మ అమ్మవారి సన్నిధిలో ప్రకాశం జిల్లా ఎంపిటిసిల సంఘం అధ్యక్షుడు ఆకుపాటి వెంకటేష్ సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు ఆయనకు శాలువా కప్పి ఘన స్వాగతం పలికారు. అనంతరం స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం వంగవీటి రాధాతో సమావేశమయ్యారు. తదనంతరం ఏపి ఇండస్ట్రియల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ డేగల ప్రభాకర్ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సత్కరించారు.

# భీమవరం గ్రామంలో ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం





**(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, జులై 14)**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టినటువంటి సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ఆదేశాల మేరకు మండల పరిధిలోని భీమవరం గ్రామంలో సోమవారం గ్రామ పార్టీ నాయకులు ఆధ్వర్యంలో పార్టీ కార్యకర్తలతో కలిసి ఇంటింటికి వెళ్లి కరపత్రాల ద్వారా ప్రభుత్వ పథకాలు వివరించారు. మీకు ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకోవడం జరిగింది. ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారంలో వచ్చిన తర్వాత ఎన్నో అభివృద్ధి పనులు చేసిందని ప్రజలకు వివరించారు. తల్లికి వందనం, దీపం-2 పథకం కింద అర్హులైన వారికి ఏడాదికి మూడు సిలిండర్లు ఫ్రీగా రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తుందని ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు జాజుల రవి, గ్రామ పార్టీ నాయకులు చలపతి పంతులు, వెంకట సుబ్బరాజు, కోటిరెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

## విత్తనాలు, ఎరువుల దుకాణాలు తనిఖీ





(షణ్ముఖ వెలుగు, పొదిలి, జులై 14) పొదిలిలోని విత్తనాలు,ఎరువులు, పురుగు మందుల షాపులని మంగళగిరి సహాయ వ్యవసాయ సంచాలకులు టి శ్రీనివాసులు, విజిలెన్స్ సీఐ ఎస్కే సుభాని, వ్యవసాయ కమిషనర్, ఆంధ్ర ప్రదేశ్ వారి ఆదేశాల మేరకు సోమవారం సాయంత్రం ఆకస్మిక తనిఖీలు చేసారు. ఎరువులు, విత్తనాలు, పురుగు మందులను రైతులకి అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని డీలర్లను హెచ్చరించారు. రైతులు కొనుగోలు చేసే ఎరువులు, పురుగు మందులు, విత్తనాలకు తప్పనిసరిగా రసీదులు ఇవ్వాలని స్పష్టంగా తెలియజేశారు. కొనుగోలు, అమ్మకాలకు సంబంధించిన అన్ని రకాల ఫారంలు అందుబాటులో ఉంచుకొని మాత్రమే విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు రైతులకి విక్రయించాలన్నారు. అలా చేయని యెడల సంబంధించిన దుకాణం లైసెన్సులు రద్దు చేస్తామని హెచ్చరించారు. ప్రతి షాపులో ధరల పట్టిక, స్టాక్ బోర్డు రైతులందరికీ కనిపించేలా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అదే విధంగా ప్రభుత్వం నిర్ణయించినటువంటి రేట్ల కంటే ఎక్కువ అమ్మరాదని, నకిలీ విత్తనాలు అమ్మరాదని ఒక వేళ అమ్మితే కఠిన చర్యలు తీసుకొబడునని హెచ్చరించారు. రాబోయే కాలంలో కూడా మరిన్ని విత్తన, ఎరువుల, పురుగు మందులు నమూనాలును తీయాలని వ్యవసాయ అధికారికి తెలియజేశారు. ఈ తనిఖీలో విజిలెన్స్ అధికారి షేక్ జిలాని, మండల వ్యవసాయశాఖ అధికారి దేవిరెడ్డి శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల ప్రధానోపాధ్యాయురాలి పై చర్యలు తీసుకోవాలి

### విద్యా కమిటీ ఛైర్మన్ నాగూర్ ఖాన్



(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, జులై 14)
విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న మెను సక్రమంగా అమలు చేయని మార్కాపురం జడ్ పి బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీదేవి పై ఉన్నతాధికారులు చర్యలు తీసుకువాలని పాఠశాల విద్యా కమిటీ ఛైర్మన్ నాగూర్ ఖాన్ ఆరోపించారు. స్థానిక బాలికల ఉన్నత పాఠశాల ను సోమవారం సందర్శించి రికార్డు లు పరిశీలించారు. 802 మందికి మధ్యాహ్న భోజనం వండటానికి120 కిలోల బియ్యం ఇవ్వాలని కేవలం 70 కిలోల బియ్యం మాత్రమే ఇచ్చారని తెలిపారు.గుడ్లుకూడా450 మాత్రమే ఇచ్చారని తెలిపారు. రికార్డు లు పరిశీలిస్తే 120 కిలోల బియ్యం..450 గుడ్లు ఇచ్చినట్లు రికార్డు లో రాసారనితెలిపారు. తనముందే రికార్డు లు తారుమారు చేసిన ట్లు వెల్లడించారు. పాఠశాలలో ఆర్ఓ ప్లాంట్ పనిచేయడం లేదు. దీంతో విద్యార్థులు పాచిపట్టిన వాటర్ ట్యాంక్ నీళ్ళు తాగి వ్యాధులకు గురవుతున్నారు అని తెలిపారు. పదవతరగతి పాసైన విద్యార్థులు నుంచి 500 రూపాయలు బలవంతంగా వసూలు చేసింది అని తెలిపారు. బియ్యం, గుడ్లు బయట అమ్ముకుంటూ విధ్యార్థల కడుపు కొట్టడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఈ ప్రధానోపాధ్యాయులు పై అధికారుల విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని పాఠశాలను కాపాడాలన్నారు.

## పేదలందరికీ సంక్షేమ ఫలాలు



(షణ్ముఖ వెలుగు, పెద్దారవీడు, జులై 14)
అర్హులైన పేదలందరికీ సంక్షేమ ఫలాలు అందించడమే ప్రజా ప్రభుత్వ ధ్యేయమని కనుతల గ్రామ మాజీ సర్పంచి వెంకటేశ్వర్లు అన్నారు. స్థానిక మండలంలోని కనూతల గ్రామంలో ఆదివారం సాయంత్రం సుపరిపాలనలో తొలి అడుగు కరపత్రాలను ఇంటింటికి తిరిగి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి గా మండల కన్వీనర్ మెట్టు శ్రీనివాసరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పథకాల అమలుపై ప్రజల అభిప్రాయాన్ని తెలుసుకున్నారు. కొద్ది రోజులలో అన్నదాతకు సాయం డబ్బులు అందజేస్తారని వచ్చే నెల 15వ తేదీ నుంచి ఉచిత బస్సు ప్రయాణం అందుబాటులోకి వస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కరెక్ట్ మాజీ జెడ్పిటిసి గుమ్మ గంగరాజు మాజీ మండల కన్వీనర్ గొట్టం శ్రీనివాసరెడ్డి మాజీ ఎంపీపీ చంద్రబాబు నాగేశ్వరరావు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# చీమకుర్తి పోలీస్ స్టేషన్‌లో వార్షిక తనిఖీ



**స్టేషన్ పరిధిలో నమోదైన కేసుల వివరాలు,**
**ప్రస్తుత స్థితిగతులపై ఆరా**
**పలు రికార్డుల పరిశీలన**
**గ్రానైట్ క్వారీల్లో ప్రమాదాలు జరగకుండా**
**భద్రతా ప్రమాణాలు పాటించేలా చూడాలి**
**గుంటూరు రేంజ్ ఐజి సర్వ శ్రేష్ట త్రిపాఠి**









(షణ్ముఖ వెలుగు, చీమకుర్తి, జులై 14)
వార్షిక తనిఖీల్లో భాగంగా సోమవారం గుంటూరు రేంజ్ ఐ.జి సర్వ శ్రేష్ట త్రిపాఠి చీమకుర్తి పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో ఐజి వెంట జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్, ఒంగోలు డీఎస్పీ, చీమకుర్తి సీఐలు పాల్గొన్నారు. ముందుగా పోలీస్ సిబ్బంది గార్డ్ ఆఫ్ హానర్ డ్రిల్ నిర్వహించగా, సిబ్బంది వద్ద నుండి గౌరవ వందనం స్వీకరించారు. పోలీస్ స్టేషన్ యొక్క పరిసర ప్రాంతాలను, పోలీస్ స్టేషన్ ఆవరణను పరిశీలించి రిసెప్షన్, లాక్ అప్ రూమ్, ప్రాపర్టీ, స్టోర్ రూమ్, రికార్డు రూమ్ లను, రెసెప్షన్స్ రిజిస్టర్, ఇండెక్స్, పలు షీట్స్, కేసు డైరీలను, రిజిస్టర్లు, పలు రికార్డులన్నీ పరిశీలించారు. విచారణలో ఉన్న గ్రేవ్, నాన్ గ్రేవ్ కేసుల యొక్క పురోగతి, దర్యాప్తు ఏ విధంగా జరుగుతున్నదని మొదలగు అంశాలను గూర్చి క్షుణ్ణంగా తెలుసుకున్నారు. దర్యాప్తులో ఉన్న కేసులలో వృత్తి నైపుణ్యత, సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి ముద్దాయిలను అరెస్ట్ చేయాలని, సత్వరమే దర్యాప్తు పూర్తి చేసి బాధితులకు న్యాయం చేయాలని, అధికారులకు సదరు కేసులలో తగిన సూచనలు సలహాలను సూచించారు. సిసిటిఎన్ఎస్ లో ఎఫ్ఐఆర్ నుండి కోర్ట్ డిస్పోజల్ వరకు ప్రతి ఒక్క ఫైల్ ను అప్డేట్ చేయాలని ఐజి ఆదేశించారు. విజబుల్ పోలీసింగ్, పెట్రోలింగ్ వ్యవస్థను ముమ్మరం చేయాలని అధికారులకు ఐజి ఆదేశించారు. స్టేషన్ పరిధిలో నేర మరియు శాంతి భద్రతల పరిస్థితి, నమోదైన కేసుల వివరాలను తెలుసుకొని వాటి ప్రస్తుత స్థితిగతులపై ఆరా తీశారు. చీమకుర్తి ప్రాంతానికి వేరువేరు రాష్ట్రాల నుండి ఉపాధి నిమిత్తం క్వారీ లో పని చేయుటకు వస్తుంటారని, విజిబుల్ పోలీసింగ్ నిర్వహించాలన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్కువగా నేరాలు నమోదవుతున్న ప్రాంతాల్లో అధికంగా గస్తీ నిర్వహిస్తూ నేరాల నియంత్రణకు కృషి చేయాలన్నారు. దొంగతనాల నివారణకు రాత్రి సమయాల్లో పటిష్ట బీట్ సిస్టంను ఏర్పాటు చేయాలని, అసాంఘిక, చట్టవ్యతిరేక కార్యకలాపాలు ప్రత్యేక దృష్టి సారిస్తూ వాటిని అరికట్టాలని సూచించారు. ఆనంద్ గ్రానైట్ క్వారీ, కృష్ణ సాయి గ్రానైట్ లను ఐజి, జిల్లా ఎస్పీ పరిశీలించి, గ్రానైట్ క్వారీల్లో ప్రమాదాలు జరగకుండా భద్రతా ప్రమాణాలు పాటించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. సిసి కెమెరాల, డ్రోన్ కెమెరాలతో నిఘా ఏర్పాటు చేయాలనీ, అదే విధంగా సిసి కెమెరాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించి వాటి ప్రాముఖ్యతను వివరిస్తూ కెమెరాలు ఏర్పాటు చేసుకునేలా ప్రోత్సహించాలని సూచించారు. మహిళలు, చిన్నారులపై జరుగుతున్న నేరాల కట్టడిపై ప్రత్యేక దృష్టి పెట్టి వాటిని అరికట్టాలని, పాత నేరస్థులు రిపీటెడ్ అఫెండర్స్ పై నిఘా ఉంచాలని, పెట్టి కేసులను నమోదు చేయాలని, విద్యార్థిని లకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్, రోడ్డు సేఫ్టీ నియమాలు, సైబర్ నేరాలు, చట్టాలపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్గించాలని ఆదేశించారు. పోలీసు స్టేషన్ కు వచ్చే బాధితులకు పూర్తి భరోసా ధైర్యాన్నిచ్చేలా పోలీసు అధికారులు, సిబ్బంది విధులు నిర్వహించాలని, పోలీస్‌స్టేషన్‌కు వచ్చే వారితో మర్యాదగా మెలగాలని, సిబ్బంది విధులను సక్రమంగా నిర్వహించినప్పుడు ఎలాంటి నేరాలు జరగకుండా, ప్రజలకు ప్రశాంతమైన వాతావరణం అందించడం జరుగుతుందని ఐజీ తెలిపారు. ఈ తనిఖీలో ఒంగోలు డీఎస్పీ ఆర్ శ్రీనివాసరావు, చీమకుర్తి సీఐ సుబ్బారావు, ఎస్ఐలు కృష్ణయ్య, హరిబాబు, శివరామయ్య, సిబ్బంది ఉన్నారు.

# ఉద్దేశపూర్వకంగానే వైసిపి నాయకులు

## బీసీ, ఎస్సీ సోదరుల పైన దాడులు చేస్తున్నారు

### సుపరిపాలనలో తొలి ఏడాది కార్యక్రమంలో మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి







(షణ్ముఖ వెలుగు, మార్కాపురం, జులై 14)
ఉద్దేశ్యపూర్వకంగానే వైసీపీ నాయకులు బీసీ, ఎస్సీ సోదరుల పైన దాడులు చేస్తున్నారని మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి అన్నారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో మార్కాపురం పట్టణంలోని 8వ వార్డులో పార్టీ శ్రేణులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్ళి పాంప్లేట్లు పంచి బూత్ ఇన్చార్జిలతో మై టిడిపి యాప్‌లో ఆ కుటుంబాల వివరాలు నమోదు చేయించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం రాష్ట్రాన్ని ఆర్థికంగా దివాలా తీయించిందని అయినా కూడా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు తొలి ఏడాదిలోని తమ హామీలకు కట్టుబడి కుటుంబంలో ఎంతమంది విద్యార్థులు ఉన్న అంతమంది విద్యార్థులకు తల్లికి వందనం పథకాన్ని అమలు చేశారని ప్రతి విద్యార్థి తల్లులు ఎకౌంట్లో ఒక్కో విద్యార్థికి పదవులు వేల రూపాయలు జమ చేశారని అన్నారు. ఎన్టీఆర్ భరోసా పెన్షన్లతో వృద్ధులు వితంతువులకు నెలకు రూ.4,000లు, దివ్యాంగులకు రూ.6,000లు, కిడ్నీ, కాలేయం, తలసేమియా వ్యాధిగ్రస్తులకు నెలకు రూ.10వేలు, పూర్తి వైకల్యం ఉన్నవారికి 15 వేల రూపాయలుగా మొత్తంగా రాష్ట్రంలో 65 లక్షల మంది లబ్ధిదారులకు పెన్షన్లు ఇస్తున్నారని అన్నారు. తమ ఎలక్షన్ల హామీ అయినటువంటి అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి సంవత్సరానికి మూడు గ్యాస్ సిలిండర్ లు ఇస్తున్నారని అన్నారు. యువతకు 16,347 పోస్టులతో డీఎస్సీ నియామకాలు త్వరలోనే చేపట్టబోతున్నారని, పోలీస్ శాఖలు నియామకాలు జరిపారని, పారిశ్రామిక రంగంలో 8.5 లక్షల మంది ఉద్యోగాల కల్పనకు ఒప్పందాలు జరిగాయని అన్నారు. ఆగస్టు 15 నుండి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం సదుపాయం కల్పించబోతున్నారని అన్నారు. రైతు సంక్షేమం కొరకు కేంద్రంతోపాటు రాష్ట్ర నిధులు జోడించి అన్నదాత సుఖీభవ పథకం త్వరలోనే ప్రారంభం అవుతుందని అన్నారు. అన్నా క్యాంటీన్లను పునరుద్ధరించి కేవలం ఐదు రూపాయలకే న్యాయమైన భోజనం అందిస్తున్నారని అన్నారు. ఒక్క సంవత్సరంలోనే రాష్ట్రానికి పలు బహుళ జాతి కంపెనీలను తీసుకువచ్చి వేల సంఖ్యలో ఉద్యోగ కల్పన చేశారని అన్నారు. గత వైసిపి పాలకులు పూర్తికాని వెలుగొండ ప్రాజెక్టును జాతికి అంకితం చేశారని, ఇంకా రూ.4,000 కోట్లు ఖర్చు చేస్తేనే ఆ ప్రాజెక్టు పూర్తి అవుతుందని త్వరలోనే ఆ ప్రాజెక్టును పూర్తి చేస్తామని అన్నారు. త్వరలోనే ప్రత్యేక మార్కాపురం జిల్లా సకారం చేస్తామని అన్నారు. టిడిపి శ్రేణులు వైసీపీ తప్పుడు ప్రచారాన్ని తీపి కొట్టాలని కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయా బూత్ ఇన్చార్జిలు, యూనిట్ ఇంచార్జిలు, క్లస్టర్ ఇంచార్జీలు పాల్గొన్నారు.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com

# పేద విద్యార్థుల బంగారు భవిష్యత్‌కు కూటమి ప్రభుత్వం కృషి

**చరిత్రలో ఎన్నడూ లేని విధంగా**
**రూ.143 కోట్లతో గురుకులాలు, సంక్షేమ వసతి గృహాలకు మరమ్మతులు**
**రూ.100 కోట్లు పీఎం అజయ్, రాష్ట్ర ప్రభుత్వ నిధులతో**
**రాష్ట్రంలో కొత్త హాస్టళ్లను నిర్మిస్తున్నాం**
**విద్యార్థులకు నాణ్యమైన బియ్యంతో భోజనం**
**రాష్ట్రంలో ఐఐటీ, నీట్ ఉచిత కోచింగ్ సెంటర్లు 10 కి పెంచాం**
**గురుకుల విద్యార్థులకు ఐఐటీ, నీట్ లాంగ్ టర్మ్ఉచిత కోచింగ్**
**అనారోగ్యంతో మరణించిన విద్యార్థుల కుటుంబాలకు అండగా**
**సాంత్వన పథకంతో రూ.3 లక్షల ఆర్థిక సాయం**
**పేద విద్యార్థులు సమాజంలో గొప్ప స్థాయికి ఎదగాలన్నదే**
**సీఎం చంద్రబాబు నాయుడు లక్ష్యం**
**మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి**









**(షణ్ముఖ వెలుగు, పొదిలి, జులై 14)**
పేద విద్యార్థుల బంగారు భవిష్యత్ కోసం కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. సోమవారం కురిచేడులోని డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ బాలుర గురుకుల పాఠశాలలో మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణమంతా తిరిగి పరిసరాలు, మరుగుదొడ్లు పరిశీలించారు. పాఠశాలలో పారిశుధ్యాన్ని మెరుగుపరచాలని మంత్రి సిబ్బందికి ఆదేశించారు. విద్యార్థులతో మాట్లాడి పాఠశాలలో సౌకర్యాలు, సమస్యలు మంత్రి అడిగి తెలుసుకున్నారు. అనంతరం పొదిలిలో ఎస్సీ బాయ్స్, గర్ల్స్ హాస్టళ్లలో మరమ్మత్తు పనులను మంత్రి స్వామి పరిశీలించారు. ఈ సందర్భంగా అక్కడున్న విద్యార్థుల తల్లితండ్రులతో మాట్లాడిన మంత్రి విద్య ఆవశ్యకతను వారికి వివరించారు. అనంతరం మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి మీడియాతో మాట్లాడుతూ విద్యార్థులకు కావాల్సిన అన్ని సౌకర్యాలు కూటమి ప్రభుత్వం కల్పిస్తోంది. చరిత్రలో ఎన్నడూ లేని విధంగా రూ.143 కోట్లతో గురుకులాలు, సంక్షేమ వసతి గృహాలకు మరమ్మతులు చేస్తున్నాం. పొదిలి ఎస్సీ బాయ్స్ హాస్టల్ లో 90 శాతం, బాలికల హాస్టల్‌లో 70 శాతం మరమ్మత్తు పనులు పూర్తయ్యాయి. విద్యార్థులకు నాణ్యమైన బియ్యంతో భోజనం పెడుతున్నాం. రాష్ట్రంలో ఐఐటీ, నీట్ ఉచిత కోచింగ్ సెంటర్లు 10 కి పెంచాం. ఐఐటీ, నీట్ లో అతి కొద్ది మార్కులతో సీట్లు పొందలేకపోయిన 80 మంది విద్యార్థులకు లాంగ్ టర్మ్ కోచింగ్ ఇవ్వనున్నాం. ఏదైనా అనారోగ్యంతో మరణించిన విద్యార్థుల కుటుంబాలకు అండగా ఉండేందుకు సాంత్వన పథకంతో రూ. 3 లక్షల ఆర్దిక సాయం అందిస్తున్నాం. త్వరలో 11 రకాల వస్తువులతో గురుకులాలు, వసతి గృహాల విద్యార్థులకు కాస్మోటిక్స్ కిట్స్ అందజేస్తాం. విద్యార్థులకు కూటమి ప్రభుత్వం అన్ని సౌకర్యాలు కల్పిస్తోంది. పేద విద్యార్థులు సమాజంలో గొప్ప స్థాయికి ఎదగాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు లక్ష్యమని మంత్రి స్వామి అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు దోర్నాల అంజిరెడ్డి,ముని శ్రీనివాసులు, తలమల్ల వెంకట్రావు, తదితరులు పాల్గొన్నారు.



## రాజశేఖర్ రెడ్డి విగ్రహం తొలగించవద్దు

సబ్ కలెక్టర్ కు వినతి
పెద్దారవీడు మండల వైసీపీ నాయకులు సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన
విగ్రహాన్ని తొలగిస్తే వైయస్సార్ అభిమానులు రోడ్లపై ధర్నా





**(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌చార్జి, జులై 14)**
పెద్దారవీడు మండలం తోక పల్లి పంచాయతీలోని హనుమాన్ జంక్షన్ కుంట రోడ్డుపై ఉన్న వైఎస్ఆర్ విగ్రహం తీసివేయడాన్ని నిరసిస్తూ సోమవారం పెద్దారవీడు మండలం వైఎస్ఆర్సిపి ప్రజాప్రతినిధులు నాయకులు మార్కాపురం సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ గత 15 సంవత్సరాల నుంచి మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం హనుమాన్ జంక్షన్ కుంటలో జాతీయ రహదారిపై ఉన్నది. ఈ మధ్యకాలంలో జాతీయ రహదారి ఎన్ హెచ్ 445 డి జాతీయ రహదారి విస్తరించి రోడ్డు వేయడానికి విగ్రహం అడ్డు ఉన్నదని తొలగించాలని రహదారుల అధికారులు కూటమి నాయకుల చెప్పుడు మాటలను తీసివేయడానికి పన్నాగం పట్టినారు అన్ని తెలియజేశారు. ఆ విగ్రహానికి రోడ్డుకు ఎటువంటి సంబంధం లేదని అదేవిధంగా దాని వెనుక వైపు ఉన్న పెద్ద బిల్డింగు తొలగించకుండా కేవలం విగ్రహం మాత్రమే తొలగించడం కేవలం కుట్రపూరితగా వ్యవహరించడం కూడా ప్రభుత్వానికి తగదని తెలియజేశారు. అనంతరం సబ్ కలెక్టర్ స్పందించి మాట్లాడుతూ ఈ విషయంపై సమాచారాన్ని స్వీకరించి విచారించి తగు చర్యలు తీసుకొని న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం సబ్ కలెక్టర్కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి ఏలూరు వెంకట్ నారాయణరెడ్డి, ఇన్చార్జి కన్వీనర్ పాలిరెడ్డి కృష్ణారెడ్డి, మండల యువ నాయకులు శేషాసేనారెడ్డి, మండల ఉపాధ్యక్షులు తోకల ఆవులయ్య యాదవ్, జిల్లా సోషల్ మీడియా అధ్యక్షులు శివకృష్ణారెడ్డి, ఎంపీపీ పెద్ద గురవయ్య, సర్పంచుల సంఘం అధ్యక్షులు రామాంజనేయరెడ్డి, స్టేట్ మైనార్టీ కార్యదర్శి షేక్ బుజ్జి, సర్పంచులు రమేష్, అంగరేకుల ఆదినారాయణ యాదవ్, రామస్వామిరెడ్డి, వైస్ ఎంపీపీ గుండారెడ్డి వెంకటేశ్వర్‌రెడ్డి, మండల ఉపాధ్యక్షులు వజ్రాల ఆదిరెడ్డి, గుర్రం ముత్యాలయ్య, దుద్యాల వెంకటరెడ్డి, మాజీ డీలర్ వెంకటేశ్వరరెడ్డి, మండల యూత్ అధ్యక్షులు దినేష్ కుమార్, బలరాంరెడ్డి, మల్లికార్జున్‌రెడ్డి, రమణారెడ్డి, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# త్వరలోనే అర్హులైన వితంతువులకు పింఛన్లు అందిస్తాం



**అన్ని వర్గాల వారి అభివృద్ధే కూటమి ప్రభుత్వ లక్ష్యం**
**ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ హామీలను అమలు చేస్తున్నాం**
**ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్**

**(షణ్ముఖ వెలుగు, అద్దంకి, జులై 14)**
పేద ప్రజల అభ్యున్నతే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం పని చేస్తుందని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. సోమవారం అద్దంకి నియోజకవర్గంలో మంత్రి గొట్టిపాటి రవికుమార్ పర్యటించారు. బల్లికురవ మండలం ముక్తేశ్వరం లో నిర్వహించిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి రవి కుమార్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలో అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ క్రమంలో మాట్లాడిన మంత్రి రాష్ట్ర ప్రజలు సుఖశాంతులతో జీవించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అహర్నిశలు కష్టపడుతున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రజల ఆరోగ్యాల విషయంలో కూటమి ప్రభుత్వం కోట్ల రూపాయలు ఖర్చు చేస్తుందని స్పష్టం చేశారు. త్వరలోనే అర్హులైన వితంతువులకు కొత్త పింఛన్లను అందిస్తామని మంత్రి తెలిపారు. పాఠశాల విద్యార్థులతో మాట్లాడిన మంత్రి తల్లికి వందనం నిధులు తల్లుల ఖాతాల్లో జమ చేసిన విషయాన్ని గుర్తు చేశారు. విద్యార్థుల బంగారు భవిష్యత్తు కోసమే తల్లికి వందనం పథకాన్ని మంత్రి నారా లోకేశ్ అమలు చేశారని కొనియాడారు. రాష్ట్ర ప్రభుత్వానికి ఎన్నో ఆర్థిక ఇబ్బందులు ఉన్నా సరే, ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నామని తెలిపారు. నెలాఖరులోగా నియోజకవర్గ పరిధిలో కొంత మంది పాఠశాల విద్యార్థులకు మూడో విడత కింద సైకిళ్లను అందజేయనున్నట్లు గొట్టిపాటి పేర్కొన్నారు. ముక్తేశ్వరం గ్రామంలో రూ.10 లక్షలతో నూతనంగా నిర్మించిన అంతర్గత సీసీ రోడ్లను మంత్రి గొట్టిపాటి రవికుమార్ ప్రారంభించారు. ఇటీవల బల్లికురవ మండలంలోని చెన్నుపల్లి గ్రామం నుండి వైదన వరకు నూతనంగా రూ.3.7 కోట్లతో నిర్మించిన బీటీ రోడ్డును మంత్రి గొట్టిపాటి ప్రారంభించారు. అస్తవ్యస్త రహదారి కారణంగా బస్సు సర్వీసులకు నోచుకోని ముక్తేశ్వరం గ్రామస్తుల కోరిక మేరకు త్వరలోనే గ్రామానికి బస్సు సర్వీసులను ప్రారంభిస్తామని మంత్రి గొట్టిపాటి హామీ ఇచ్చారు.





